ప్రాథమిక స్థాయిలోనే వైద్య పరీక్షలు చేయించుకోవాలి : రవీంద్రనాథ్

విశాలాంధ్ర- తణుకు: ప్రాథమిక స్థాయిలోనే వైద్య పరీక్షలు చేయించుకుంటే ప్రాణాంతకమైన వ్యాధులబారిన పడకుండా ఉండేందుకు ఉపయోగపడతాయని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. అత్తిలి మండలం బల్లిపాడు గ్రామంలో అత్తిలి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన స్క్రీనింగ్ క్యాంపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వము, సేవా సంఘాలు నిర్వహించే వైద్య శిబిరాల్లో పాల్గొని ప్రజలు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్టీఆర్ బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ మొబైల్ వ్యాన్ పరీక్షల నిర్వహణ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ వంక రాజకుమారి ప్రారంభించారు. హైస్కూల్లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సిరగని నాగేశ్వరరావు, కార్యదర్శి చిట్టాల బాలమురళీకృష్ణ, ట్రెజరర్ వెంకట శివ , ఉలుకు భాస్కరరావు, దాసం బాబ్జి తదితరులున్నారు.

విశాలాంధ్ర
ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు : డీఎస్పీ

విశాలాంధ్ర-భీమడోలు: భీమడోలు మండలం పూళ్ల గ్రామంలో ఇటీవల జరిగిన హత్య కేసుకు సంబంధించి నిందితులను పోలీసులు పట్టుకున్నారు.శుక్రవారం భీమడోలు పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏలూరు డీఎస్పీ డీ.శ్రావణ్ కుమార్, భీమడోలు సీఐ యూజే విల్సన్, ఎస్ఐ ఎస్కే మదీనా బాషాలతో కలిసి కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. భీమడోలు మండలం పూళ్ల గ్రామంలో ఈనెల రెండో తేదీ మంగళవారం ఓమహిళ వ్యవహారంలో పాతల నాగరాజును అదే గ్రామానికి చెందిన నలుగురు నిందితులైన ఇస్సాకు, నాగతేజ, బాబీ, రాజేష్‌లు మ ృతుడు నాగరాజును కిరాతకంగా కత్తితో హత్య చేసారని,నిందితులు నలుగురిని భీమడోలు పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎవరైతే ముద్దాయి ఉన్నారో వారిపై పీడీ యాక్ట్ వేసి,రౌడీ షీట్ వేస్తున్నట్లు తెలిపారు. ఎవరైతే రౌడీలు కేడీలు ఉన్నారో వారి నడవడిక మార్చుకోకుండా నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవని పీడీ యాక్ట్ తో పాటు కఠినచర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. కేసు చేదనలో పాల్గొన్న సీఐ, ఎస్ఐ, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర- భీమవరం : విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం విద్యార్థుల భవిష్యత్తుకు ఒక చక్కని దిశా నిర్దేశమని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం భీమవరం మండలం గూట్లపాడు జడ్పీ హైస్కూల్లో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 3.0కు కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత మా తెలుగు తల్లికి మల్లెపూదండ ప్రార్థనాగీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.సత్యవాణి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సాధించిన ప్రగతి, ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ జిల్లా విద్యాశాఖ ప్రగతిని సభలో వివరించారు. జిల్లాలో తల్లికి వందనం పేరిట 1.76 లక్షల మంది తల్లుల ఖాతాలలో రూ.220 కోట్లు జమ చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏఏ సౌకర్యాలు కల్పిస్తున్నారో విద్యార్థులతో చెప్పించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి సత్యవాణి, ఎస్ఎంసి చైర్మన్ కె.రాంబాబు, వైస్ చైర్మన్ సాంబ, పంచాయతీ అధ్యక్షులు ఓ.మంగాచార్యులు, వైస్ ప్రెసిడెంట్ కొప్పర్తి సత్యనారాయణ, ఎంపీటీసీ కె.పద్మజ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉండాలి

చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్

విశాలాంధ్ర - చింతలపూడి రూరల్: ఏ అమ్మ....! మీ కూతురు ఐఏఎస్ చదువుతానంటుంది.....! మీరు సపోర్ట్ గా ఉండాలి....! ఉంటారా....? అంటూ చింతలపూడి శాసనసభ్యులు ఓ తల్లిని..... పిలిచి నవ్వుతూ ప్రశ్నించారు. శుక్రవారం చింతలపూడి రూరల్ మండలం రేచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి పిలుపు వికాసిత్ ఆంధ్ర మలుపు అనే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని జె.మల్లికా హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టు చూసిన ఎంఎల్ఏ బహిరంగసభలో మాట్లాడుతూ ఆ విద్యార్థిని తల్లిని వేదిక వద్దకు పిలిచి కుటుంబ నేపథ్యం వివరాలు తెలుసుకున్నారు. కుమార్తెకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే కచ్చితంగా ఐఏఎస్ అవుతుందన్నారు. సుమారు గంట పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు . ఎమ్మెల్యే అనేక అంశాలను లోతుగా పరిశీలించారు. ఉపాధ్యాయుల లోపాలను ఎత్తి చూపించారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి అధ్యక్షత వహించగా ఎంపిడిఓ కెపి కామేశ్వరీ ఎంఈఓలు రామారావు, కిరణ్, తెలుగురైతు ఏలూరు జిల్లా అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మందలపు సత్యనారాయణకు అంత్యక్రియలు



విశాలాంధ్ర-లింగపాలెం: సీనియర్ వైసీపీ నాయకుడు మందలపు సత్యనారాయణ అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన మఠం గూడెంలో శుక్రవారం జరిగాయి. కుటుంబ సభ్యులు, బంధువులు,ఆత్మీయులు, అభిమానులు, రాజకీయాలకు అతీతంగా పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో అంతిమయాత్ర కొనసాగించారు. ఈయన కుమారుడు సాయిబాబా చితికి నిప్పంటించారు. తమ అభిమాన నాయకుని అంతిమయాత్రలో పాల్గొన్న వారంతా విచారం వ్యక్తం చేశారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

కొనసాగుతున్న దీక్షలు

విశాలాంధ్ర - ఏలూరు: ఆర్టీసీ ఉద్యోగుల అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలని కోరుతూ ఏలూరు ఆర్టీసీ గ్యారేజీ వద్ద ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 12 రోజు చేరుకున్నది. 12వ రోజు దీక్షలో ఎస్ ఎల్ రావు, ఆర్.ఎస్. కృష్ణ , పి పరమయ్య, ఎస్ నాగేంద్ర, డి బుజ్జి బాబు, టీఎస్ కిరణ్ బాబు, జి.తేజ, డి శ్రీరాములు, పి.బి రమణ కూర్చున్నారు.పెట్రోల్ బంక్ లో జరిగిన అవినీతితో సంబంధం లేని ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. సస్పెండ్‌కు గురైన ముగ్గురు ఉద్యోగస్తులు స్కామ్ తో సంబంధం లేదని పేర్కొంటూ ఆర్టీసీ యాజమాన్యం కట్టమన్న డబ్బులు కట్టలేదన్నారు. డబ్బు లు కట్టలేదని వారిపై చర్య తీసుకోవడం సక్రమంగా లేదని శుక్రవారం దీక్షలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులు పేర్కొన్నారు.

వీఆర్వో కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెం వీఆర్వోగా పనిచేస్తూ మృతి చెందిన పఠాన్ ఖాదర్ కుటుంబాన్ని వైసీపీ నాయకులు, లిడ్‌క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలం ఎస్సీ సెల్ లీడర్ ముళ్ళపూడి సుమన్, కలరాయనగూడెం వైసీపీ కార్యకర్త జేసేబు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన నలుగురికి సన్మానం

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం నుంచి డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి పొందిన నలుగురు ఉద్యోగులకు శుక్రవారం సన్మానం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఫణీంద్రనాథ్, షరీఫ్, నరసింహారాజు, రమణమ్మలను ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఎంపీడీవో మనోజ్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పదోన్నతి పొందిన ఉద్యోగులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.

కనుమరుగవుతున్న మిర్చి పంట

- మిర్చిని పండించడానికి భయపడుతున్న రైతన్నలు
- పంట విస్తీర్ణం తగ్గటంతో ఉపాధి కోల్పోతున్న కూలీలు, వ్యాపార రంగాలు

విశాలాంధ్ర-లింగపాలెం: మిర్చి పంటకు ప్రసిద్ధిగాంచిన ఏలూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాల లోని రైతులు ఈ పంట పండించేందుకు ఆసక్తి చూపకపోవడంతో దాదాపుగా ఈ పంట కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంది. దాదాపు 70 ఏళ్ల నుంచి జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో మిర్చి పండిస్తున్నారు. పంట పండించడంలో ప్రతికూల పరిణామాలు ఎదురవడంతో మిర్చి పంట వేయటానికి రైతన్నలు ముందుకు రావడం లేదు. దశాబ్దాల కాలంగా మిర్చి పంటపై ఆధారపడిన రైతులంతా కష్టాలు, నష్టాలు వచ్చినా పంట పండించడానికి వెనకడుగు వేయని రైతులు ఒక్కసారిగా ఈ పంట జోలికి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ఎకరాకు రూ.2లక్షలు పైగా పెట్టుబడి పెట్టినా పెట్టుబడులు, దిగుబడులు లేక, గిట్టుబాటు ధర రాక అప్పుల పాలై భూములను అమ్మేసుకోవలసిన దుస్థితి నెలకొందని మిర్చి రైతులు ఆవేదన చెందుతున్నారు. మిర్చి పంటకు విపరీతంగా వైరస్ సోకటం వల్ల ప్రతికూల ప్రభావం తీవ్రంగా పంటపై పడి నష్టాలు రావడం రైతులకు శాపంగా మారిందని అంటున్నారు. ఎన్నో కష్టనష్టాలు పడి ఎలాగో పంట పండిస్తే గిట్టుబాటు ధర రాకపోవటం వల్ల మిర్చి పండించే ప్రతి రైతు ఆర్థికంగా, మానసికంగా కృంగిపోయామని అంటున్నారు. ఏలూరు జిల్లాలో లింగపాలెం, చింతలపూడి, పెదవేగి,ే ి. కోట, ముసునూరు, చాట్రాయి మండలాల్లో ప్రతి ఏటా దాదాపు పదివేల ఎకరాలలో మిర్చి పండించేవారు. అటువంటిది వందల ఎకరాలకే ఈఏడాది ఈ పంట పరిమితమైంది. నాణ్యమైన మిర్చి పండే ఈ ప్రాంతంలో మిర్చి కోసం దూరప్రాంతాల ప్రజలు ఎగబడేవారు. అటువంటిది ఈప్రాంత ప్రజలే దూర ప్రాంతాల్లో పండిన మిర్చిని తెచ్చుకోవలసిన పరిస్థితి నెలకొందంటూ ఈప్రాంత ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. మిర్చి పంట సీజన్ వచ్చిందంటే దాదాపు నాలుగు నెలల పాటు వేలాది మంది కూలీలకు ఉపాధి ఉండేది. 200 లారీలను ఇతర రాష్ట్రాలకు మిర్చి ని ఎగుమతి చేసేందుకు ఉపయోగించేవారు. ప్రతిరోజు మిర్చిని లోడ్ చేసే కూలీలు లారీల డ్రైవర్లు వీటిపై పనిచేసే ఇతర సిబ్బంది వందలాదిగా ఉండేవారు. అధిక విస్తీర్ణంలో పంట పండించ డం వల్ల పెస్టిసైడ్స్,ఫెర్టిలైజర్స్ వ్యాపారాలు జోరుగా సాగేవి. ఆధారిత వ్యాపారాలకు డిమాండ్ ఉండేది. అటువంటి పరిస్థితి రెండేళ్ల నుంచి కనుమరుగైపోయింది. పచ్చిమిర్చి, ఎండిమిర్చి ఈ ప్రాంతంలో పండించేవారు. పచ్చిమిర్చి పూర్తిగా కనుమరుగయ్యింది. ఇక ఈ ఏడాది వందల ఎకరాలలో వేసిన మిర్చి తోటలు ఆశాజనకంగా లేవు. పంట వేసే సమయంలో వివిధ తుఫానుల కారణంగా నెలకొన్న వాతావరణ పరిస్థితుల వల్ల వేసిన మిర్చి తోటలు దెబ్బ తిన్నాయి. ఈఏడాది కూడా వేసిన తోటలు ఆశాజనకంగా లేకపోవడంతో ఈపంట వేసిన కొద్దిమంది రైతులు దిగులు చెందుతున్నారు. మిర్చి పంటకు ఆదరణ కలగాలంటే వైరస్‌ను పూర్తిగా నివారించే చర్యలు శాస్త్రవేత్తలు తీసుకోవాలి. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు అంటున్నారు. మిర్చి పంటకు అనుకూలమైన పరిస్థితులను కల్పిస్తే తిరిగి పూర్వవైభవం ఈపంటకు చేకూరుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

మంత్రి పార్థసారథి

విశాలాంధ్ర -నూజివీడు: నూజివీడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్లస్ (బాలికలు) ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పిటీయం 3.0 కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబం ధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. రూ.97.40 లక్షలతో (పియంయస్ హెచ్ఆర్ఐ) నిధులతో బాలికల గ్రంథాలయం,కెమిస్ట్రీ, సైన్స్, బయాలజికల్ ల్యాబ్లు, ప్లే గ్రౌండును, పలు అభివ ృద్ధి కార్యక్రమాలను మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తల్లితండ్రులు, టీచర్లు ఆత్మీయ సమా వేశాలు పండుగ వాతావరణంలో విజయవంతంగా జరుగుతున్నాయన్నారు.విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తు చేసేలా విద్యా రంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి, వాటిని సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం క్రింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాలు ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నామని అన్నారు. ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, జిల్లాలో జీరో శాతం నమోదుకావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, డివైఇవో డా.పి.యస్.సుధాకర్, తహాశీల్దారు జి. బద్రు, యంపిడివో సి.హెచ్. రాఘవేంద్ర నాథ్, పురపాలక సంఘం కమీషనరు కె.పీరయ్య, మండల విద్యాశాఖ అధికారి డి.వర ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కరించాలి

బీకేఎంయు డిమాండ్

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల: రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, భూమిలేని పేదలకు ఒక్కొక్క కుటుంబానికి హెక్టారు భూమి ఇవ్వాలని కోరుతూ ఈనెల 13న ఏలూరులో బికేయంయు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి భూ సదస్సు జరుగుతుందని బికేఎంయు ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాలయేసు తెలిపారు. శుక్రవారం ద్వారకా తిరుమల సీపీఐ కార్యాలయంలో 13న ఏలూరులో జరగబోయే రాష్ట్ర భూ సదస్సు కు సంబంధించిన చేతి పత్రికలను ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుల సమక్షంలో బాల యేసు ఆవిష్కరించారు. అనంతరం బాలయేసు మాట్లాడుతూ జిల్లాలో అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను వాస్తవ లబ్ధిదారులకు చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అడవి బంజర్లు, మిగులు భూములు పేదలకు పంచాలని, వన సంరక్షణ సమితులకు కేటాయించిన భూములను సమితులలో ఉన్న సభ్యులకు వ్యక్తిగత పట్టాలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర సదస్సుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, దారి దీపం సంపాదకులు డివివిఎస్ వర్మ, మాజీ శాసనమండలి సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జల్లి విల్సన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు, ఆవుల శేఖర్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవకృష్ణచైతన్య, బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యులు బి.కేశవరెడ్డి తదితర నాయకులు పాల్గొంటున్నారని బాల యేసు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి యడ్లపల్లి రమేష్, బికేఎంయు మండల నాయకులు యడ్ల పల్లి సుబ్బారావు, ఏపూరి వెంకన్న, గొల్లగూడెం శేఖర్, బసవ ప్రసాద్, గుదే ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

రక్షణ యాప్‌లపై వర్క్‌షాపు

విశాలాంధ్ర-లింగపాలెం: మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను నిరోధించడం కోసం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించేం దుకు ధర్మాజీగూడెంలోని అంతర్జాతీయ క్రిశాలిస్ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, అంతర్జాతీయ రోబో కలాం సంస్థ వారు సంయుక్తంగా వర్క్ షాప్ నిర్వహించారు.క్రిసాలిస్ పాఠశాల డైరెక్టర్లు తాడేపల్లి క్రాంతి, బి.విజయ్ తమకు వచ్చిన సృజనాత్మక ఆలోచనను రోబో కలాం సంస్థతో కలిసి పిల్లలకు నేర్పించే వర్క్ షాప్ ద్వారా అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఏయిజెస్(రక్షన) యాప్,మద్యం వల్ల కలిగే ప్రమాదాలను నివారించేందుకు రెడ్‌జోన్ యాప్‌లపై విద్యార్థులకు వర్క్‌షాప్ ద్వారా ప్రయోగాలను చేయించారు. మహిళలు ప్రమాదానికి గురైతే వారి చేతికున్న గడియారానికి రక్షణ యాప్‌ను అనుసంధానించి డ్రోనుకు లింక్ చేయటం వల్ల ప్రమాదబారిన పడిన వారి వివరాలను పసిగట్టవచ్చు. దీంతో ప్రమాదంలో ఉన్న మహిళలను రక్షించే అవకాశం ఉంటుంది. ఐదు కిలోమీటర్ల పరిధిలో ప్రమాద బారిన పడిన వారికి ఈ యాప్ ద్వారా లింకు చేయబడిన డ్రోన్ నుంచి రక్షణ కల్పించవచ్చని ప్రయోగం ద్వారా చేసి చూపించారు. మద్యం సేవించి ప్రమాదాలకు గురై, ప్రమాదాలు చేస్తున్న వారి నుంచి రక్షణ పొందేందుకు థింక్ ట్యాంక్ ఆలోచన విధానంతో యాప్ను రూపొందించారు. దీనివల్ల చేతి గడియారం నుంచి మొబైల్ ఫోనుకు లింకు అనుసంధానం చేయటం వల్ల ఎంత మద్యం సేవించాడు అనే విషయాలు తెలుస్తాయని ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్న వారిని రక్షించుకునే అవకాశం ఉంటుందని ప్రయోగాత్మకంగా చేశారు. క్రిసాలిస్ అంతర్జాతీయ పాఠశాల యాజమాన్యం చేపట్టిన ఈయాప్ లకు ఇండియా, సౌదీ అరేబియా, జర్మనీలో పనిచేస్తున్న రోబో కంపెనీ తన సహకారాన్ని అందిస్తుంది.వర్క్ షాప్ లో ఈ సంస్థ సీఈఓ మహమ్మద్ సాజిత్ పాల్గొన్నారు.తాము రూపొందించిన ఈయాప్ లను ప్రభుత్వానికి అనుసంధానం చేసే ప్రక్రియను చేపట్టమని పాఠశాల డైరెక్టర్లు తెలిపారు.ఇటువంటి ప్రయోగాల వల్ల విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు వర్క్ షాప్ ను నిర్వహించామని పాఠశాల డైరెక్టర్లు తెలిపారు.

పెరుగుతున్న సంఘవిద్రోహులు

విశాలాంధ్ర - ఏలూరు: ఏలూరు నగరంలో ఇటీవల సంఘ విద్రోహక కార్యకలాపాలు విపరీతంగా జరుగుతున్నాయని, వాటిని అరికట్టడంలో పోలీసు యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు వైఫల్యం చెందారని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024 కు ముందు ప్రశాంత వాతావరణంలో ఉన్న ఏలూరు నగరం, 24 ఎన్నికల తర్వాత ఆ పరిస్థితి కనపడటం లేదని తెలిపారు. ఏలూరులో అనేక ప్రాంతాలలో జనావాసాల మధ్యనే తెల్లవార్లు పేకాట, జూదం, అసభ్య కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వాటిని అరికట్టకుండా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని అన్నారు. వీటికి తోడు నగరంలో తెల్లవార్లు మద్యం ప్రజలకు దొరుకుతుందని, మద్యం సేవించి సంఘ విద్రోహ శక్తులు, రౌడీ షీటర్లు మహిళల పట్ల, అమాయక ప్రజల పట్ల దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అందులో భాగంగానే నగరంలో ఇటీవల జరుగుతున్న సంఘటనలే సాక్ష్యం అన్నారు. ఏలూరు నగర ప్రజలు సుఖశాంతులతో ప్రశాంత జీవనం కొనసాగించలంటే పోలీస్ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సంఘ విద్రోహక శక్తులను అరికట్టాలని వారు కోరారు.

ట్రామా కేర్ సౌకర్యాలు విస్తరించాలి

ఎంపీ మహేష్

విశాలాంధ్ర - ఏలూరు : ఏలూరు జిల్లా కేంద్ర ఆసుపత్రి సహా రాష్ట్రంలో 14 ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర ట్రామా చికిత్స కేంద్రాలు నడుస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా సహాయ మంత్రి ప్రతాప్ జాదవ్ వెల్లడించారు. ఆసుపత్రుల్లో ట్రామా కేర్ సౌకర్యాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో ఆయన సమాధానం ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే మరణాల సంఖ్యను తగ్గించటం కోసం, ముఖ్యంగా జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా ట్రామా కేర్ నెట్వర్క్ ను అభివ ృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్న కేంద్ర మంత్రి, 11వ మరియు 12వ పంచవర్ష ప్రణాళికల కాలంలోనే కేంద్ర ప్రభుత్వం ఇందుకోసం నిధులు కేటాయించిందన్నారు. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 196 చోట్ల ట్రామా కేర్ ఫెసిలిటీస్ మంజూరు చేసినట్టు తెలిపారు.

స్క్రబ్ టైఫస్ నివారణకు జిల్లా వైద్యాధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి

ఉప్పులూరి హేమ శంకర్

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్రవ్యాప్తంగా విజ ృంభిస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధి నివారణకు ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం తక్షణం చర్యలు చేపట్టాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పులూరి హేమ శంకర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు కురెళ్ళ వర ప్రసాద్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.స్క్రబ్ టైఫస్ వ్యాధి నిశ్శబ్దంగా ప్రజల ప్రాణాలను హరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు వెయ్యి మందికి పైగా ఈ వ్యాధి బారిన పడ్డారని,విజయనగరం,పల్నాడు,బాపట్ల,పొట్టి శ్రీరాములు జిల్లాలకు చెందిన ఐదుగురు ఈ వ్యాధితో మృతి చెందడం వ్యాధి తీవ్రతను తెలియజేస్తుందని విచారం వ్యక్తం చేశారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

- తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలి
- కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర-చెందులూరు: సమాజంలో విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థినులతో మమేకమై వారి విద్యా ప్రగతిని స్వయంగా పరిశీలించి ఉపాధ్యాయు లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి నుల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించి మరింత మెరుగైన బోధన చేయాలనీ ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ చిన్నతనం నుండి ఇష్టపడి విద్యను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తు మన సొంతం అవుతుందని, ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి కలలను సాకారం చేసుకుని ఉన్నతస్థానాలు పొందాలన్నారు. తల్లిదండ్రులు కూడా వారి అభిప్రాయాలను, సూచనలను ఈ వేదిక ద్వారా ప్రభుత్వంతో పంచుకునే అవకాశం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్య శాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, నియోజక వర్గ ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ ఐసిడిఎస్ శారద, జిల్లా బాలల సంరక్షణాధికారి సూర్యచక్రవేణి, తహసీల్దార్ సుమతి, ఎంఈఓ ఏ .వి. ఎస్ .వి. ప్రసాద్, సర్పంచ్ తోట ఏసమ్మ ప్రభృతులు పాల్గొన్నారు.

జూట్‌మిల్లు కార్మికులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి

విశాలాంధ్ర-ఏలూరు: జూట్‌మిల్లు మూత వల్ల ఉపాధి కోల్పోయిన కార్మికులకు ఈ ఎస్ ఐ నుండి నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఏఐటియుసి డిమాండ్ చేసింది. శుక్రవారం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తోర్లపాటి బాబు, జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే, జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి పి.కిషోర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏలూరులో ఐదు వేల మంది కార్మికులకు ఉపాధి కల్పించే రెండు జూట్ మిల్లులు మూతపడటంతో కార్మికులు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏలూరు, కొత్తూరు జూట్ మిలుల్లో అనేక ఏళ్లుగా ఉపాధి పొందిన కార్మికులు, నేడు రోడ్డున పడ్డారని అన్నారు. ఏలూరులో ఎటువంటి పరిశ్రమలు లేకపోవడంతో వారికి ఎక్కడా ఉపాధి దొరకడం లేదన్నారు. ప్రభుత్వాలు ఉపాధి కోల్పోయిన జూట్ కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో విఫలం చెందాయని విమర్శించారు. కార్మికుల ఉపాధి కాపాడటం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు కార్మికుల ఈఎస్ఐ ట్రస్ట్ నుండి నెలవారి నిరుద్యోగ భృతిని అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పండగ వాతావరణంలో మెగా పీటీఎం

విశాలాంధ్ర- ఏలూరు : విద్యార్థుల పురోగతికి ప్రజల భాగస్వామ్యం అవసరమని పెదపాడు హైస్కూల్ హెచ్‌ఎం పి . వెంకటేశ్వరరావు అన్నారు. పెదపాడు శ్రీ కాకరాల చంద్రశేఖరరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ సమావేశం పండగ వాతావరణంలో జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠ శాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించాలని నిర్ణయించిందన్నారు. దీనికి సమాజ భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు. పెదపాడు సాగునీటి సంఘం అధ్యక్షులు బొప్పిడి కాశి బాబు మాట్లాడుతూ మెగా పీటీఎంలు తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు వారధి లాంటివి అన్నారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గుత్తా అనిల్, ఏఎంసీ చైర్మన్ వడ్డాది సుబ్రహ్మణ్యం, ఇన్చార్జి ఎంపిడిఓ పి ఇందిరాగాంధీ, ఎంఈఓ సబ్బితి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

విశాలాంధ్ర - ఆగిరిపల్లి : ఆదర్శ ప్రాథమిక పాఠశాల, ఆగిరిపల్లి మెయిన్‌లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మక్కే వేణుగోపాలరావు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ పెద్దలు చౌటపల్లి విక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను , నాణ్యమైన భోజనాన్ని అందించుటకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. 61 మంది విద్యార్థులకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉండడం వలన విద్యార్థులకు మెరుగైన బోధన అందుతుందని తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి-2 కొవ్వలి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని తెలిపారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దాసరి విజయదుర్గ, భీమవరపు హర్షవర్ధని, సర్నాల అరుణ, ఎం. నీలావతమ్మ, పిఎంసి చైర్మన్ పి.పద్మ, వైస్ చైర్మన్ సుల్తానా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యలో రాజీలేదు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యా ర్థుల కోసం సకల సౌకర్యాలు కల్పిస్తూ విద్యను అందించడంలో కూటమి ప్రభుత్వం ఎక్కడా కూడా రాజీ పడడం లేదని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కే. కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం మేఘ పేరెంట్స్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయురాలు సుజాత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం మౌలికసదుపాయాలు కల్పిస్తోందన్నారు. మండల విద్యాశాఖ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ముప్పిడి చిన్నబాబు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సెల్ఫోన్ అనే మహమ్మారి ప్రతి కుటుంబంలో చొరబడడంతో విద్యార్థులు పుస్తకాన్ని పక్కకు పెట్టి సెల్ ఫోన్ తోనే ఎక్కువ సమయం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశభక్తుల ఆదర్శాలను యువత కొనసాగించాలి

విశాలాంధ్రం-కామవరపుకోట: నేటి బాలలే రేపటి పౌరులుగా నేటి విద్యార్థులే భవిష్యత్తు మేధావులుగా దేశ భవిష్యత్తును విద్యా విలువలను కాపాడి ఎందరో దేశభక్తుల ఆశలను ఆదర్శాలను కొనసాగించాల్సిన బాధ్యత నేటి యువత, విద్యార్థులపై ఉందని సామాజిక హక్కుల వేదిక గౌరవ అధ్యక్షుడు టీవీఎస్ రాజు విద్యార్థు లకు పిలుపు నిచ్చారు .కొత్తూరు అభ్యుదయ భద్రాచల కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పేరెంట్స్ సమావేశం శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని టి.లలిత కుమారి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన టీవీఎస్ రాజు మాట్లాడుతూ తమ బిడ్డల భవిష్యత్తుకు తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలన్నారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉత్తమ విద్యార్థులుగా ఉత్తమ ర్యాంకులు సాధించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సభలో పేరెంట్స్ ప్రతినిధులు కలిదిండి గంగరాజు, కలిదిండి రమాదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తూర్పుగోదావరి జిల్లా

పారిశుద్ధ్య నిర్వహణ పనుల పరిశీలన

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని బొబ్బిల్లంక గ్రామ పంచాయతీని శుక్రవారం జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి జీ ఎస్ రామ్ గోపాల్ ప్రత్యేకంగా పరిశీలించారు. దీనిలో భాగంగా పంచాయతీ నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు, ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. పంచాయతీ పరిధిలో చెత్త సంపద కేంద్రంను కూడా పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పారిశుధ్య నిర్వహణపై అనేక నూతన సంస్కరణలు తీసుకొస్తుందని దానికి అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం. భారతి, పంచాయతీ కార్యదర్శి సి హెచ్. భారతి, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాలు

విశాలాంధ్ర - గోపాలపురం : కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఎంఈఓ జి శ్రీనివాసరావు ఏ ఉమామహేశ్వరరావు తెలిపారు.గోపాలపురం మండల పరిధిలో పలు ప్రభుత్వ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన"మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ 3.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాపురం పాఠశాలలో ఎంఈఓ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఎ. మహేశ్వరరావు హాజరయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సుజని ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ గొల్ల కుమార్, ఎంపిటీసీ సనమండ్ర లాజరు, దాతలు జుత్తిక సూర్యచంద్రం తదితరులున్నారు.

విద్యార్థుల బంగారు భవితకు చిత్తశుద్ధితో కృషి

మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో కమిషనర్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ :విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వం పనిచేస్తుందని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. వీరభద్రపురంలోని టౌన్ హైస్కూల్లో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్, విద్యార్థులచే ప్రదర్శింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, విద్యార్థి దశలో తల్లిదండ్రుల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత పెంచేందుకు, విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయడానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. కేవలం ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రమే కనిపించే ప్రోగ్రెస్ రిపోర్టులు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనూ హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు రూపంలో అందిస్తున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఒక చోటకు చేర్చి చిన్నారుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. నంతరం అందరూ మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.సూరిబాబు, విద్యార్థులు, తల్లి దండ్రులు, పేరెంట్స్-టీచర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధ్యాన శిక్షణ

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఒకరోజు ధ్యాన శిక్షణ తరగతి దేవరపల్లి విశ్రాంత ఉద్యోగుల భవనంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పప్పు వెంకట రామారావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల భవనం పైన పిరమిడ్ ఏర్పాటు చేసి దేవరపల్లి పట్టణంలోని అందరికీ ధ్యానం చేసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. యోగ గురువు వెలగా రామచంద్ర రావు ధ్యానం ఎలా చేయాలి ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. సీనియర్ పిరమిడ్ మాస్టర్ మోతుకూరి సత్యనారాయణ ధ్యానం విశిష్టత మనలో ఏ మార్పులు తీసుకొస్తుంది సవివరంగా తెలియజేశారు. బండి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు అందరి సహకారంతో భవనం పైన పిరమిడ్ ఏర్పాటు చేసి అందరికీ ధ్యానం అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లా పిరమిడ్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ దేవరపల్లిలో పిరమిడ్ నిర్మాణానికి తమ వంతు సహకారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేశిరాజు సీతారామయ్య, కేశిరాజు రాజకుమార్, బల్ల సూరి చక్రం, పట్టపు నాగేశ్వరరావు, పట్టపు సూర్యకుమారి, వీరవల్లి శేషుమణి, ఝాన్సీ, గోపాలపురం, ఎర్నగూడెం పల్లంట్ల ,త్యాజంపూడి, బంధపురం గ్రామాల మాస్టర్స్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేవరపల్లి మండలంలో మెగా పీటీఎం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలోని 34 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో, ఒక పండగ వాతావరణంలో మెగా పిటిఎం 3.0.. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ డెవలప్మెంట్ ఆఫీసర్ భాగ్యవతి మాట్లాడుతూ విద్యార్థులోని సృజనాత్మకతను పాఠశాలలోని ఉపాధ్యాయులు అభివృద్ధి పరిచి ,పిల్లల విద్యా అభివృద్ధిని, పాఠశాలలోని పిల్లలలో ఏ ఏ అంశాలలో మెరుగ్గా ఉన్నారు, వెనకబడి ఉన్నారో హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల ద్వారా తెలుసుకొని తగిన విధంగా పిల్లలకు విద్యాభ్యాసంలో ఉపాధ్యాయులు వివిధ అంశాలను తీసుకుని అభివృద్ధి చెందేటట్లు చేయాలని సూచించారు. దేవరపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ నాగార్జున్ రావు మాట్లాడుతూ పిల్లలు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలన్నారు. ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థుల అభ్యసనా విధానాన్ని పరిశీలించి, వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ను అనుసరించి మంచి మార్కులు పొందాలని సూచించారు .మండల విద్యాశాఖ అధికారి కె.ఆర్.ఎస్. వి. వి అప్పారావు మాట్లాడుతూ దేవరపల్లి మండలంలో 34 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 11 ప్రభుత్వం ఉన్నత పాఠశాలలోను మొత్తం 45 పాఠశాలలలో ఒక పండుగ వాతావరణంలో మెగా పిటిఎం 3ఓ... తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎంతో వైభవంగా పండుగలా నిర్వహించినట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి ప్రజాప్రతినిధులు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ విధ్యా కమిటీ మెంబర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

నిర్మల హృదయ బాలికల కళాశాలలో : దేవరపల్లి మండలం గౌరీపట్నం నిర్మల హృదయ బాలికల కళాశాలలో శుక్రవారం మెగా టీచర్స్ అండ్ పేరెంట్స్ మీటింగ్లో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దేవరపల్లి ఏఎస్ఐ గంగాధర్ మాట్లాడుతూ కొవ్వూరి డిఎస్పి దేవకుమార్ ఆదేశాల మేరకు కొవ్వూరి శక్తి టీం పాల్గొని విద్యార్థులకు వన్ వన్ టూ కాల్స్ ఫోక్స్ సైబర్ మోసాలు తదితర నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పిసిలు భవాని, పి.పద్మావతి, కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న, సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల గురువుల మధ్య సమన్వయం అవసరం

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలోని పి ఎం శ్రీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ డే జరిగింది. సమావేశానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు, తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ హాజర య్యారు. ఎం. శ్రీ రామారావు అధ్యక్షతన జరిగింది. ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉపాధ్యాయుల నుంచి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారో పరస్పరం తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఒకప్పుడు మారుమూల మన్యం లో మాత్రమే ఉండేవి నేడు మెరుగైన రవాణా సెల్ ఫోన్ వినియోగాలతో విద్యార్థుల కు సైతం అందుబాటులోకి వచ్చాయని దీని పట్ల అప్రమత్తం ఉండాలని అన్నారు. మాజీ ఎంపీపీ పొట్రు కృష్ణ, రంగారావు, వైస్ఎంపీపీ వీరమళ్ళ నారాయణ, ఏఎంసీ డైరెక్టర్ జొన్నా బాలకృష్ణ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రతే.. మా కర్తవ్యం

జిల్లా ఎస్.పి. నరసింహ కిశోర్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ :తూర్పుగోదావరి జిల్లా పోలీసులు గత ఏడాది కాలంగా ప్రజలకు బాధ్యతాయుత సేవలు అందిస్తూ శాంతి భద్రతలను కాపాడడంలో నిరంతరం కృషి చేస్తున్నారని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని స్థాయిల్లో పోలీసులు 24 గంటలు విధులు నిర్వహిస్తున్నారని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ శుక్రవారం ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. టెక్నాలజీ వినియోగంతో నేరాలను అరికట్టే పనే కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో 5 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు, అదనంగా 17 డ్రోన్లను నిఘా కోసం వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. దీని వలన జిల్లా వ్యాప్తంగా జరిగే పండుగలు, ఉత్సవాలు, ఊరేగింపులను శాంతియుత వాతావరణంలో నిర్వహించగలిగామన్నారు. "ప్రజల భద్రత తమ ప్రధాన కర్తవ్యమని, నేరం చేసిన వారు ఎవరైనా కావొచ్చు, ఎక్కడ ఉన్నా సరే, తప్పించుకోలేరని, చట్టానికి అందరూ సమానమే నన్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా పోలీసుల పై అవినీతి ఆరోపణలను ప్రచారం చేస్తూ, మానసిక స్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారన్నారు. పోలీసులు ఎవరైనా అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆధారాలు వచ్చినట్లయితే, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచి, దర్యాప్తు చేసి నిర్ధారణ అయిన అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన ప్రత్యేక దాడుల్లో గ్యాంబ్లింగ్ కేసుల్లో 399 కేసులు నమోదు చేసి 1,923 మందిని అరెస్ట్ చేసి రూ.28.32 లక్షలు, కోడిపందాల్లో 242 కేసులు నమోదు చేసి 888 మందిని అరెస్ట్ చేసి రూ.13.28 లక్షలు, ఈ తరహా నేరాలలో వాడిన కత్తులు, కోళ్ల స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, ఎక్సైజ్ కేసులు, ఎన్ డిపిఎస్ కేసుల్లో కూడా పలువురిని అరెస్ట్ చేసి పెద్ద మొత్తంలో ఆస్తులను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. మిస్సింగ్ కేసుల్లో ఇప్పటివరకు రిపోర్ట్ అయిన అమ్మాయిల మిస్సింగ్ కేసులు 136లో 133, అబ్బాయిల మిస్సింగ్ కేసులు 22 లో 20 కేసులను సత్వరమే ట్రేస్ చేసి వారి కుటుంబాలకు అప్పగించామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా 317 మంది రౌడీలపై రౌడీషీట్లు తెరిచామని, 19 మందిపై పీడీ యాక్ట్ మరికొంతమందిపై పిటిఎన్ డి పిఎస్ నమోదు చేశామన్నారు. ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనపై విస్తృత నిఘాతో 53,329 ఇ-చలాన్లు జారీ చేసి రూ.2.93 కోట్లు జరిమానా వసూలు చేశామని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, నేరాలను నియంత్రిస్తూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

ఏఐవైఎఫ్ పిలుపు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : గంజాయి, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే.శ్రీనివాస్ పి.త్రిమూర్తులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు..ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని ఉపన్యాసాలు ఇచ్చి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసి గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత మాది అంటూ ప్రగల్బాలు పలికిన ప్రభుత్వ పెద్దలు, అధికార పార్టీ నాయకులు నేడు రాష్ట్రంలో వరుస ఘటనలు జరుగుతున్నా ఏమైపోయారనే ప్రశ్న అందరిలోనూ తలెత్తుతుందని అన్నారు. మారుమూల గ్రామాలు మొదలుకొని రాష్ట్ర రాజధాని ప్రాంతాలైన విజయవాడ,విశాఖ గుంటూరులలో సైతం గంజాయి బహిరంగంగా, విచ్చలవిడిగా దొరుకుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇటీవల నెల్లూరు నగరంలో పెంచలయ్య అనే యువకుడ్ని పట్టపగలే తన పిల్లల ముందే తరిమి తరిమి హత్య చేసిన ఘటన చూస్తే గంజాయి మాఫియా ఎంత బరితెగించిందో అర్థమవుతుందిదని నెల్లూరు ఘటన ఒక ఉదాహరణ అన్నారు. హై స్కూల్ స్థాయి పిల్లల నుండి ఇంజనీరింగ్, పీజీ యూనివర్సిటీ స్థాయి యువత వరకు గంజాయి చేరుతుందంటే ఈ మాఫియాకున్న నెట్వర్క్ రోజురోజుకీ విస్తరించుకుంటున్నాయని గంజాయి మాఫియాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లం వెంకటేశ్వరరావు, స్టాలిన్ బి.సుభాష్ మహిళా సమాఖ్య నాయకులు పి.లావణ్య పి.కొండవతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి ద్వారంపూడి బుల్లామ్మయి జడ్పీ గర్ల్స్ హైస్కూల్ లోప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా పథకం ద్వారా 23.10 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన "లైబ్రరీ భవనం" ను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా ద్వారా 7.16 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ల్యాబ్" ను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి పిఎసిఎస్ అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాస్ రెడ్డి, ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ టిసుధాకర్ రెడ్డి, సూర్య ప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు తదితరులు పాల్గొన్నారు.

గోకవరం డ్రైవర్స్ కాలనీలో ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - గోకవరం :గోకవరం స్థానిక తారక రామనగర్ ఎంపీపీ యూపీ స్కూల్ ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోకవరం గ్రామ సర్పంచ్ కొమరం శ్రావణి (పులపర్తి బుజ్జి) టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు పాలాడి శ్రీనివాసరావు విద్య కమిటీ చైర్మన్ నాక్కా రామరాజు టీడీపీ ఆఫీసర్ కన్వీనర్ మార్త చిట్టిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఇతరు నాయకులు పాల్గొన్నారు..

క్లెయిమ్ చేయని డిపాజిట్లపై అవగాహన

విశాలాంధ్ర-కోరుకొండ :రాజానగరం నియోజక వర్గంలో ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని డిపాజిట్లు, ఆస్తులను సమర్థవంతంగా మరియు త్వరగా పరిష్కరించే దిశగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రారంభించిన "మీ డబ్బు - మీ హక్కు"కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు శుక్రవారం కొరుకొండలోని ప్రవేట్ సమావేశ మందిరంలో (ఆదిత్య ఫంక్షన్ హాల్‌లో) నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యుల సమక్షంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజల కష్టార్జిత పొదుపు తిరిగి వారికి చేరేలా ప్రతి ఒక్కరూ తమ డబ్బు హక్కు గురించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్.డి.ఎం. డి.వి. ప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ నుండి డిసెంబర్ 2025 మధ్య దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది

రావిపాటి వీర వెంకట సత్యలక్ష్మి శివ పార్వతి, W/o. శ్రీనివాసరావు [illegible] తూర్పుగోదావరి జిల్లా, కడియం మండలం, వేమగిరి గ్రామానికి చెందిన వారము. డిసెంబర్ రెండవ తేదీ ఉదయం 10 గంటల సమయంలో వేమగిరి నుండి కడియం ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ 4411/2022, తేది: 01-08-2022 మార్గమధ్యములో పోగొట్టుకున్నది. ఆవస్తు ఎవరికైనా దొరికినయెడల మాకు అందజేయవలసినదిగా కోరుచున్నాము.

రావిపాటి వీర వెంకట సత్యలక్ష్మి శివపార్వతి,
W/o. శ్రీనివాసరావు,
ఇంటి నెంబర్ 5-201, [illegible]
వేమగిరి, కడియం మండలం,
తూర్పుగోదావరి జిల్లా, సెల్ :9912978945.

విద్యార్థులతో కలెక్టర్ మమేకం

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలంలోని మూడు పాఠశాలలను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మెగా పేరెంట్ మీట్ సందర్భంగా సందర్శించారు. అన్నదేవరపేట హైస్కూల్ కి వచ్చిన కలెక్టర్ పిల్లలతో మాట్లాడుతూ, చదువు బాగా చెబుతున్నారా? అర్థమవుతుందా ? భోజనం బాగుంటుందా? ఏమైనా నాకు చెప్పాలని అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. టాయిలెట్స్ సమీపం లోనే మిడ్డేమీల్స్ పెట్టడం వల్ల వాసన వస్తోందని, ఎవరైనా అతిథులు వస్తేనే బ్లీచింగ్ జల్లుతారని, వాటర్ ట్యాంక్ కడగక పోవటం వల్ల గతం లో ఒక సారి ఇబ్బంది కలిగిందని, హిందీ టీచర్ లేక ఆ సబ్జెక్టులో డల్ గా వుంటున్నామని విద్యార్థులు కలెక్టర్‌కు ఏకరువు పెట్టారు. కాగా పిల్లల తల్లి తండ్రులు మాట్లాడుతూ మొబైల్ లో హెూమ్ వర్క్ ఇవ్వటం వల్ల పిల్లలు చదవటం లేదని, గేమ్స్ చాటింగ్, చేస్తున్నారని తెలియ చేశారు. అనంతరం బి.సి.కాలనీ లో స్కూల్ ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల తల్లి తండ్రులతో కలిసి కలెక్టర్ భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం లో ఎస్.ఎస్.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్. సుభాషిణి, ఎమ్ఇఓ 2 నెహ్రూ, ప్రధానోపాధ్యాయులు రాధిక, ఎం.ఈ.ఓ బాలమణి, ఉపాధ్యాయులు, ఎస్.డి.ఎంసీ సభ్యులు సతీష్, స్థానిక ప్రజాప్రతినిధులు అల్లూరి విక్రమాదిత్య ముళ్ళపూడి శ్రీరామ చంద్ర మూర్తి, కూచిపూడి గణపతి,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేరెంట్స్ మీట్ పట్ల కలెక్టర్ సానుకూల స్పందన

విశాలాంధ్ర - తాళ్లపూడి : "పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల ఉపాధ్యాయులు - తల్లిదండ్రులు - ప్రభుత్వం భాగస్వాములుగా కలిసి కృషి చేయాలనే ప్రభుత్వ లక్ష్యంకు మెగా పేరెంట్స్ మీట్ సమావేశం వల్ల సానుకూల స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తి తో మన తూర్పుగోదావరి విద్యా రంగాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలుపుదాం." అని ఆమె పేర్కొన్నారు. రోజుకు కనీసం 6 గంటలు నిద్ర తప్పని సరని, చదువులో ఒత్తిడి కాకుండా ఆసక్తి పెంచాలని సూచించారు. నాణ్యమైన బోధన వలన ప్రైవేట్ స్కూళ్లకు వెళ్ల కుండా ఈ పాఠశాలలపైనే ప్రజల విశ్వాసం పెరుగుతుందన్నారు. సమావేశంలో ఎస్.ఎస్.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్. సుభాషిణి, ఎమ్ఇఓ 2 నెహ్రూ, ప్రధానో పాధ్యాయులు రాధిక, ఎం.ఈ.ఓ బాలమణి, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు అల్లూరి విక్రమాదిత్య ముళ్ళపూడి శ్రీరామ చంద్ర మూర్తి, కూచిపూడి గణపతి, మానవత అధ్యక్షులు శ్రీనివాస్ తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయిని సువర్ణవేణికి సత్కారం

విశాలాంధ్ర - కడియం : కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయిని డాక్టర్ బూసి సువర్ణవేణి హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తూర్పుగోదావరి జిల్లా జనరల్ సెక్రటరీగా ఎంపికయ్యారు. శుక్రవారం మెగా పేరెంట్స్ కార్యక్రమం నిమిత్తం హైస్కూల్ కు విచ్చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, గ్రామ సర్పంచ్ మోసిగంటి సత్యవతి, మండల ప్రత్యేక అధికారి మల్లికార్జునరావు, తహసిల్దార్ సునీల్ కుమార్, ఎంఈఓ నాగేశ్వరరావు, మహిళా ఎస్సై ధనలక్ష్మి ప్రసన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



విశాలాంధ్ర - సీతానగరం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల బంగారు భవిష్యత్ కూటమి ప్రభుత్వ లక్ష్యంగా అనేక సంస్కరణ లతో ముందుగు సాగుతుందని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. సీతానగరం మండలం రఘుదేవపురం పీఎం శ్రీ పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హాజరయ్యారు. దీనిలో భాగంగా విద్యార్థుల ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించడంతో పాటు విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 83 వేల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పడానికి మెగా పేరెంట్స్ మీటింగ్ ఉపయోగకరం అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు కామరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు శ్యామల దేవి, సర్పంచ్ చంద్రలీల, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కానూరు శ్రీ అక్కిన చంద్రయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ జరిగింది. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బావన మధు పూర్ణ చందు, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ గౌరీ శంకర్ , కమ్యూనిటీ మొబైల్ ఆఫీసర్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేటి నుంచి మున్సిపల్ కార్మికుల పోరుబాట

తాటిపాక మధు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా కార్మికుల సంఖ్య పెంచాలని, మున్సిపల్ కార్మికుల పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నేటి నుండి 20 వ తేదీ వరకు పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు పిలుపు నిచ్చారు. శుక్రవారం ఉదయం 5 గంటలకు 1 వ వార్డు మస్టర్ నుండి ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృష్ట్యా మునిసిపల్ శానిటేషన్ కార్మికుల సిబ్బందిని పెంచాలని కోరారు . కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఆప్కోస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, ఆప్కోస్ కార్మికులకు రూ.35 వేలు జీతం చెల్లించాలని మధు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు రెడ్డి రమణ, కార్యదర్శి అల్లం వెంకెటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. దుర్గమ్మ, కాకి శారద, పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

చదువులో ఒత్తిడి తగ్గించాలి : కలెక్టర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : మెగా పేరెంట్-టీచర్స్ డే సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా మేజిస్ట్రేట్ ,కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం తాళ్లపూడి మండలంలోని అన్నదేవరపేట ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూల్, అన్నదేవరపేట ప్రభుత్వ హై స్కూల్, వేగేశ్వరపురం ప్రభుత్వ హై స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి తరగతి గదుల్లో విద్యార్థులతో, తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు కలెక్టర్ కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు కనీసం 6 గంటలు నిద్ర తప్పనిసరి అని, చదువులో ఒత్తిడి కాకుండా ఆసక్తి పెంచాలన్నారు. ఈ సందర్భంగా విలేఖరులతో కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం వలన సానుకూల దృక్పథంతో ప్రయోజనకర చర్చలు జరిపినట్లు తెలియ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఒకే రోజున 1,570 స్కూళ్లలో సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. ఈ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్. సుభాషిణి, ఎమ్ఇఓ నెహ్రూ, ప్రధానోపాధ్యాయులు రాధిక, బాలమణి, ఉపాధ్యాయులు, ఎస్డీఎంసీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ :ప్రజాధనం దుర్వినియోగం కాకూడదన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఏది చేసినా నగర అభివృద్ధి, ప్రజాశ్రేయస్సు కోసమేనని ఆయన స్పష్టం చేసారు. స్థానిక 7వ డివిజన్లో రూ. 30 లక్షలతో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ, బైపాస్ రోడ్డు, గోరక్షణ పేట, శీలంనూకరాజు రోడ్డు మీదుగా షెల్టాన్ హెూటల్‌కు ఇవతలవైపు పెట్రోలు బంకువరకూ గల డ్రైన్ చాలా ముఖ్యమైనదని అన్నారు. ఆవకు వెళ్లే కీలక డ్రైన్ 60,70ఏళ్ళ క్రితం చేసారని,అది లీకేజి కారణంగా ఇబ్బంది రావడంతో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ వేశామని ఆయన తెలిపారు. ఫలితంగా రోడ్డు నిర్మాణం ఆలస్యమైందని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఏవి అప్పారావు రోడ్డు రామాలయం జంక్షన్ నుంచి ఎస్పీ ఆఫీసు వరకు, క్వారీ సెంటర్ నుంచి లాలాచెరువు వెళ్లే రోడ్డు, 12వ వార్డు సోమాలమ్మ టెంపులు రోడ్డు, టిటిడి కళ్యాణ మండపం రోడ్డు కూడా టెండర్లు పిలిచారని, వారం రోజుల్లో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక అగ్నిమాపక కేంద్రానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాజమహేంద్ర వరం రూరల్ బొమ్మూరు పరిధిలో కేంద్ర ప్రభుత్వం నిధులు రూ.2 కోట్ల 25 లక్షలతో ఆధునాతన అగ్నిమాపక కేంద్రం నిర్మాణం చేపట్టడం జరుగుతోందని రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మించనున్న అగ్నిమాపక కేంద్రానికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులతో అగ్నిమాపక కేంద్రాన్ని నిర్మిస్తున్నామన్నారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నది పరివాహక ప్రాంతాల్లో అప్రమత్త చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. రూరల్ పరిధిలో అగ్ని ప్రమాద ఘటనలు జరగకుండా ఈ కేంద్రం ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం. మార్టిన్ లూథర్ కింగ్, ఇతర అగ్నిమాపక శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ జ్వరంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - కడియం : స్క్రబ్ టైఫస్ జ్వరం విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కడియం ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెం డెంట్ డాక్టర్ రత్న మాధురి తెలిపారు. స్క్రబ్ టైఫస్ కీటకాలు ఆగస్టు నుంచి ఫిబ్రవరి నెలల మధ్య దట్టమైన చెట్లు, వ్యవసాయ భూముల పక్కన నివసిస్తాయని, ఈ కీటకాలు కుట్టిన వారికి శరీరంపై చిన్న నల్ల దద్దుర్లు వస్తాయన్నారు. జ్వరం వణుకు వస్తుందని, కొందరిలో తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరోచనాలు కూడా కలగవచ్చు అన్నారు. ఎలాంటి జ్వరం లక్షణాలు కనిపించినా, తక్షణమే వైద్యులను సంప్రదించాలని, అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

తిరుపతిలో సీపీఐ రాష్ట్రస్థాయి సోషల్ మీడియా వర్క్‌షాప్

విశాలాంధ్ర - కాకినాడ : సీపీఐ రాష్ట్రస్థాయి సోషల్ మీడియా వర్క్ షాప్ తిరుపతిలో 6.7జరుగుతున్న సందర్భంగా కాకినాడ జిల్లా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ సోషల్ మీడియా టీం కాకినాడ పోర్టు రైల్వే స్టేషన్లో బయలు దేరారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబి మాట్లాడుతూ శుక్రవారం దేశంలో జరుగుతున్న అసంఘట కార్మిక మాలు ఎవరికి ఉపయోగపడని రీల్స్ అలాగే పనికిరాని వీడియోలు తీసి సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారు. ఇలాంటి సందర్భంలో సీపీఐ రాష్ట్రస్థాయి వర్క్ షాప్ నిర్వహించి కుల, మత ప్రచారాలకు సోషల్ మీడియాలో సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా ఎలా ఉండాలి ఏం చేయాలి అనే అంశాలపై రెండు రోజులు పాటు ఈ వర్క్ షాప్ జరుగుతుంది. దీని ద్వారా మరిన్ని మంచి విషయాలు సోషల్ మీడియా ద్వారా తెలిపేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ వర్క్ షాప్‌కి కె ప్రభు తేజ, ఎస్ లోకేష్, ఎం సంతోష్, ఎన్ శ్రీను, ఎం రాజు వెంకటేశులు బయలుదేరారు.

విశాలాంధ్ర
గోదావరి
కాకినాడ జిల్లా

భవననిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

విశాలాంధ్ర - గొల్లప్రోలు : ఏపీ బిల్డింగ్ మరియు కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భవననిర్మాణ కార్మికుల సమస్యలపై సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని సదస్సులు నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఆ పిలుపులో భాగంగానే కాకినాడ జిల్లాలో డిసెంబర్ 12వ తేదీన పిఆర్ భవన్ లో ఏపీ బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సదస్సు జరగనుంది. ఈ సదస్సు జయప్రదనిపై గొల్లప్రోలు భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ ఆధ్వర్యంలో మంగళ వారం ఉదయం కరపత్ర ఆవిష్కరణ జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజనీర్స్ బిల్డర్స్ వ్యాపారవేత్తలు చెల్లిస్తున్నారు లేబర్ సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకు పథకాల అమలు చెల్లిస్తున్నారని లేబర్ సస్ సకాలంలో చెల్లిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు మాత్రం పథకాలు అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో కోట్లాది రూపాయల నిధులు ఉన్న కార్మికులకు పథకాల అమలు చేయడంలో పాలకుల అలసత్వం వహిస్తూభవన నిర్మాణ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. అందుకే పాలకుల వైఫల్యాలను ఎండగట్టి కార్మికుల చైతన్య పరిచేందుకు సదస్సులు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే కాకినాడలో సదస్సు కరపత్రం ఆవిష్కరణ చేసామని, శుక్ర వారం సామర్లకోట, పెద్దాపురం, గొల్లప్రోలు తదితర ప్రాంతాల్లో కరపత్ర వేసుకుని చేసావని ఆయన అన్నారు.అపార్ట్మెంట్లు, కళ్యాణ మండపాలు, షాపింగ్ మాల్ తదితర నిర్మాణాలు చేపడుతున్న వారు మెటీరియల్ ఇన్సూరెన్స్‌తో పాటు కార్మికులకు చెల్లిం చాలని కార్మికులకు చెల్లించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నమ్మి బాలకృష్ణ, గొల్లప్రోలు కమిటీ అధ్యక్షులు అనిశెట్టి నూకరాజు, ముగ్గు రెడ్డి గంగ బాబు, చెదులూరి రత్నాజీ, మొగలి వరప్రసాద్, కోలా వీరబాబు, సీతాల సత్తిబాబు, బంటుపల్లి శీను, గదుల నూకరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కరప : ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. కరప నక్క సూర్య నారాయణమూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రాజేశ్వరి అధ్యక్షతన తల్లితండ్రుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని స్కూల్ అభివృద్ధిపై విద్య కమిటీ, తల్లితండ్రులతో చర్చించారు. పాఠశాలలో టాయిలెట్స్ సరిగా లేవని విద్య కమిటీ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం భోజనం స్థితి గతులు అడిగి తెలుసుకున్నారు. తల్లితండ్రు చెప్పిన సమస్యలు పరిష్కరిస్తామని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎంఈఓ కేవి కృష్ణవేణి, పి సత్యనారాయణ, ఆధ్వర్యంలో కరప మండల పాఠశాలల నుండి నవోదయ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కరప హైస్కూల్ నుంచి జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అంధ విద్యార్థులకు పరికరాలు అందించారు. మాజీమంత్రి రామచంద్రరావు, సురుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, పెంకె శ్రీనివాస్ బాబా, రాంబాబు, ఎంపీడీవో శ్రీనివాస్, బందారు మురళి, ముద్రగడ రమేష్, భవానిశంకర్, భోగిరెడ్డి కొండ బాబు, గంగా ధర్, పండు, పేకెటి దుర్గాప్రసాద్, వెంకన్న నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రతే లక్ష్యంగా వాహనాల తనిఖీ

విశాలాంధ్ర - సామర్లకోట : విద్యార్థుల భద్రత లక్ష్యంగా విద్యార్థులను పాఠశాలలకు తరలించే వాహనాలను తనిఖీ చేస్తున్నట్టు సీఐ ఏ కృష్ణ భగవాన్ అన్నారు. సామర్లకోట పట్టణంలోని ప్రత్తిపాడు సెంటర్లో స్కూలు ఆటోలు, వ్యానులతో పాటు ఇతర వాహనాలను శుక్రవారం సాయంత్రం శ్రీకృష్ణ భగవాన్ తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. అధిక మంది విద్యార్థులతో వెళుతున్న ఆటోలను గుర్తించి వాటిని ఆపి సీఐ తనిఖీలు చేపట్టారు. వాహనాల కండిషన్, ఇన్సూరెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్ రికార్డులను పరిశీలించారు. అయితే ఆటోలలో సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఎక్కువ మంది విద్యార్థులు బాధపడే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. అలాంటి పరిస్థితులు ఎదురు కాకుండా పరిమితి కలిగినంత విద్యార్థులను మాత్రమే వాహనాల్లో ఎక్కించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు సిఐ కౌన్సిలింగ్ అందించారు. విద్యార్థులను పంపించే తల్లిదండ్రులు కూడా రద్దీగా ఉన్న ఆటోలకు వారి పిల్లలను ఎక్కించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో స్థానిక స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పీటీఎం సమావేశాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదం

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పీటీఎం సమావేశాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం, కాకినాడ పట్టణంలోని శ్రీనగర్ బాలికల మున్సిపల్ పాఠశాలలో జరుగుతున్న మెగా పీటీఎం -3.0 సమావేశాలకు అకస్మాత్తుగా హాజరై సమావేశాలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఉదయం నుంచి ప్రారంభమైన తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాలు ఏ విధంగా నిర్వహించారు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో తమ పిల్లల గురించి చర్చించిన వివరాలు, పాఠశాలలోని వసతులు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం నాణ్యత తదితర విషయాలను జిల్లా కలెక్టర్ సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. విద్యారంగాన్ని మరింత పటిష్టం చేయడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వస్తువులు కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వరుసగా మూడోసారి ఈ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తుందన్నారు. ఈ మెగా పీటీఎం సమావేశాలు సక్రమంగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. కాకినాడ శ్రీనగర్ బాలికల పాఠశాలకు సంబంధించి తల్లిదండ్రుల నుంచి మంచి అభిప్రాయం వచ్చిందన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అందరి తల్లిదండ్రులు ఈ సమావేశానికి హాజరై విద్యార్థుల హెూలిస్టిక్ కార్డులు తీసుకుని ఆయా ఉపాధ్యాయులతో తమ పిల్లల కోసం చర్చించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల విద్య, ఆరోగ్యం, వ్యక్తిత్వం, అభిరుచులు, అలవాట్లు ఇతర అంశాలను ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని చర్చించుకునేందుకు మంచి అవకాశమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్యార్థి దశ చాలా కీలకమైనదని, విద్యార్థులు చెడు సహవాసాలు, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ప్రతిరోజు ప్రణాళిక ప్రకారం, పట్టుదలతో చదువుకున్న వారే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఏ ఐజాక్, శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సత్యలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎ గోవిందరావు, ఇతర సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సింగరాయపాలెంలో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సింగరాయపాలెం గ్రామంలో మండల అధ్యక్షులు పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ కార్య క్రమం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రూ.3.29కోట్లతో నిర్మించిన ఈ సబ్ స్టేషన్ సుమారు మూడు గ్రామాలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఎస్ఇ ప్రసాద్, ఇఇ వీరభద్రరావు, ఏడి మలాకి, గండేపల్లి ఏఈ కిరణ్ కిషోర్, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి

44వ వార్డు సచివాలయంలో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - కాకినాడ : వివిధ సేవల కోసం సచివాలయాలను సందర్శించే ప్రజలతో మర్యాదగా, బాధ్యతతో వ్యవహరిం చాలని నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణ సూచించారు. శుక్రవారం ఆయన మెహర్ నగర్‌లోని 44వ వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా పరిశీలిం చారు. ఈ పర్యటనలో భాగంగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించిన కమిషనర్, ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు సిబ్బంది శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎంను పలకరించిన ఆయన, డివిజన్ పరిధిలో ఆరోగ్య పరిస్థితులు, సీజనల్ వ్యాధుల ప్రబలింపు వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చే ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా త్వరిత గతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా సమస్యలు పరిష్క రించే దిశగా ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నట్టు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి తెలిపారు. శుక్రవారం జరిగిన 33వ వారం ప్రజాదర్బార్‌కు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలు సమర్పించారు. రీయింబర్స్ మెంట్, పింఛన్లు, తల్లికి వందనం వంటి పలు సమస్యల పరిష్కారం కోసం ప్రజలు రాజ్యసభ సభ్యుల కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ ప్రజల్లో నమ్మకం కలిగించే విధంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో ప్రతి శుక్ర వారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం విస్తృత స్పందనను పొందుతుందన్నారు. వచ్చిన అర్జీలను కార్యాలయ సిబ్బంది స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించినట్లు కార్యాలయ ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. అంతేకాకుండా కాకినాడ జిల్లాలోని సమస్యలను రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు రాజ్యసభలో చర్చిస్తుండడంతో జిల్లావాసులు హర్షన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ వారం మొత్తం 20 అర్జీలు వచ్చాయని, వాటిలో 7 అర్జీలను వెంటనే అధికారులు స్పందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యూటన్ ఆనంద్, జున్నూరు బాబ్జి, హరి, కొండబాబు, కామెడీ దశరథ్ డిఆర్‌సిసి సభ్యులు ముత్యాల అనిల్, ఐటిడిపి పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై తిరుగుతున్న పశువులపై ప్రత్యేక డ్రైవ్

పశువుల యజమానులపై కఠిన చర్యలు -కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరంలో రోడ్లపై తిరుగుతున్న పశువుల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఈ సమస్యపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశాల మేరకు నగరంలో ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. పలుమార్లు నోటీసులు జారీ చేసిన ప్పటికీ పశువుల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో చర్యలు తప్పని పరిస్థితి ఏర్పడినట్లు కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు. శుక్రవారం నుండి నగర పాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ ఎన్‌వివి సత్య నారాయణ సూచనలతో రహదారులపై సంచరిస్తున్న పశువులను పట్టి జంతు ఆశ్రయ కేంద్రాలకు తరలించే ప్రక్రియ ప్రారంభమైంది. ప్రారంభ దశలో విద్యుత్‌నగర్‌లోని నాన్సీ వీధిలో తిరుగుతున్న పశువులను శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు పర్యవేక్షణలో శానిటేషన్ సిబ్బంది తోలుకొని ఎస్‌పిసిఎకు తరలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణ మాట్లాడుతూ, "నగరంలో రోడ్లపై తిరుగుతున్న జంతువుల సమస్యను నిర్మూలించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామన్నారు. నగరవ్యాప్తంగా ఈ డ్రైవ్ కొనసాగుతుందన్నారు.

రైతు సేవా కేంద్రంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలుకు సంసిద్ధం

విశాలాంధ్ర - పెదపూడి : రైతు పండించిన ప్రతి గింజ కొనడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 3,350 కోట్లు ధాన్యం నిమిత్తం రైతులకు చెల్లించడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బిక్కవోలు మండలం కొమరి పాలెం రైతు సేవా కేంద్రంలో ఎమ్మెల్యే నల్లమిల్లి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రబీ సీజన్లో ఒక ఎకరానికి 156 కేజీలు యూరియా వాడవలసి ఉందని దానికి అదనంగా మూడు నాలుగు రెట్లు యూరియా వాడటం వల్ల ఆహారం విషతుల్యం మౌతుంది, ఖర్చు పెరుగుతుందని ఆదాయం తగ్గుతుందని అన్నారు. ఎక్కడ యూరియా కొరతలేదని కృత్రిమ కొరత సృష్టించడానికి వైసిపి నేతలు ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. వ్యవసాయ, నీటిపారుదల, రహదారులు, భవనాల శాఖ ఉనికే లేకుండా వైసిపి ప్రభుత్వ హయాంలో చేశారని ఎమ్మెల్యే వ్యంగ్యంగా అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, విద్య వ్యవస్థ, ధాన్యం కొనుగోలు వంటి ఏ విషయం పైన అయినా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరం అయితే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

విశాలాంధ్ర - కాకినాడ : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న అర్హత కలిగిన ఉద్యోగులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథా లయ సంస్థ ఉద్యోగుల సంఘం (31/2017) అధ్య క్షులు జివిఆర్ ఎస్‌హెచ్‌కె వర్మ అన్నారు. జిల్లా గ్రంథా లయ సంస్థ ఉద్యోగుల సంఘం (31/2017) అధ్య క్షులు జివిఆర్ఎస్‌హెచ్ కే వర్మ అధ్యక్షతన ఉద్యోగుల సంఘం రెండవ కార్యవర్గ సమావేశం 5న శుక్రవారం కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించడం జరిగింది. ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల గురించి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌సిహెచ్ వెంకట్రావుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సమావేశం సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం (31/2017)లో చేర్చుకొనుటకు సంఘం తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు రేపాక వెంకటరావు, ప్రధాన కార్యదర్శి డొక్కా రాజు, గౌరవ అధ్యక్షులు సలాది సాయి సత్యనారాయణ, మీడియా ప్రతినిధి ములంపాక శ్రీనివాసరావు, కోశాధికారి జీవీబీఎస్ త్రినాథ్, ఉపాధ్యక్షులు కే కిషోర్, కే శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ సలాది రాజు, సంఘ సభ్యులు కే పద్మజ, బి రత్నమని, బి నాగేంద్ర కుమర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ విభాగానికి బారికేడ్ల అందజేత

విశాలాంధ్ర - కాకినాడ : నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణ అవస రాలను దృష్టిలో ఉంచుకుని, మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారు సమాజపరమైన సేవ కార్యక్రమంగా 20 ట్రాఫిక్ బారికేడ్లను కాకినాడ ట్రాఫిక్ పోలీస్ విభాగానికి అందజేశారు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రతిక్షణం కష్టాలను ఎదుర్కొంటూ పనిచేస్తున్న పోలీస్ సిబ్బందికి వర్షం-ఎండ రక్షణ కల్పించే 120 గొడు గులను కూడా పంపిణీ చేసి వారి సేవాభావాన్ని గుర్తించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ మాక్సివిజన్ ఆసుపత్రి చేపట్టిన ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని వారి బాధ్యతాభావానికి నిదర్శనంగా అభినందించారు. మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణురాలు డా అమృత మాట్లాడుతూ నిరంతరం బహిరంగ వాతావరణంలో పనిచేసే పోలీస్ సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్ష చేసుకోవడం అత్యంత అవసరం అని పేర్కొన్నారు. ముందస్తు నిర్ధారణ ద్వారా కంటి చూపు మందగించడం, మొతియాబిందు వంటి సమస్యలను సకాలంలో గుర్తించి నివారించవచ్చు అని తెలిపారు. మాక్సివిజన్ క్లస్టర్ హెడ్ అఖిల్ తొలేటి మాట్లాడుతూ సమాజ శాంతి భద్రత కోసం అహర్నిశలు సేవలందించే పోలీస్ సిబ్బందిని "రియల్ హీరోస్"గా మాక్సివిజన్ భావిస్తుందని అన్నారు. పోలీస్ శాఖకు ఉచిత కంటి పరీక్షలు, ప్రత్యేక రాయితీలు, అవసరమైన వైద్య సేవలందించడానికి ఆసుపత్రి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్ శ్రీనివాసరావు, దేవరాజ్ మనీష్ పాటిల్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ కెవి సత్యనారాయణ, డీఎస్పీ శ్రీహరిరావు, కాకినాడ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, మాక్సివిజన్ హాస్పిటల్ మేనేజర్ నాగేంద్ర, హాస్పిటల్ వైద్య, పరిపాలనా సిబ్బంది, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, పోలీసులు, మాక్సివిజన్ ప్రతినిధులు సమాజ సేవలో పరస్పర సహకారాన్ని కొనసాగించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కార్తీక్‌కు డాక్టరేట్



విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఈసిఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న "ఎన్ కార్తీక్" ఎన్ఐటి సిల్చార్ అస్సాం నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ డా బృంద భౌమిక్ మరియు డా పి పుష్పాదేవి నేతృత్వంలోని "ఎన్ కార్తీక్ "సమర్పించిన "థీసిస్ శీర్షిక: "కాంప్రెహెన్సివ్ డిజైన్ ఆఫ్ నానో స్కేల్ హెటేరో జంక్షన్ డ్యూయల్ గేట్ వర్టికల్ టిఎఫ్ఇటి : అనలిటికల్ మోడలింగ్, సెన్సింగ్ ఫంక్షనాలిటీ, అండ్ సర్క్యూట్-లెవెల్ ఇంటెగ్రేషన్" అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. "డా కార్తీక్ నాసాని" భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి సురేష్, విభాగాధిపతి. డా జి శ్రీదేవి మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది "డా కార్తీక్ నాసాని"కి అభినందనలు తెలిపారు.

గచ్చకాయలపోర హైస్కూల్లో మెగా పిటిఎం

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన శివారు గచ్చకాయల పోర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పిటిఎం 3.0 సమావేశం జరిగింది. అబ్జర్వర్‌గా మండల రెవెన్యూ అధికారి వి రవి కిరణ్ వ్యవహరించారు. విద్యార్థుల ప్రగతి, పాఠశాలలో నిధుల వినియోగం, మౌలిక వసతులైన మరుగుదొడ్లు, తాగునీరు, పాఠశాల భవనం మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్ తదితర సమస్యలపై చర్చించారు. ఎస్ఎంసి చైర్మన్ మల్లాడి నరసింహా మూర్తి, పాఠశాల హెచ్ఎంఎం రామారావు, స్థానిక పెద్దలు లంకే పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో 110 మంది రోగులకు పరీక్షలు

విశాలాంధ్ర - కరప : కరపలో ఆయుష్ ఆయుర్వేద వైద్య శిబిరంలో 110మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగిందని డా దివ్య పేర్కొన్నారు. 60 మందికి బిపి షుగర్ పరీక్షలు నిర్వహించారు. కీళ్ళ నొప్పులకు మందులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆశాజ్యోతి కుమార్, యోగా టీచర్లు ఏం బాబ్జీ, పి లోవరాజు, వీర వెంకటసత్యనారాయణ, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

బాల్య వివాహ ముక్త్ భారత్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్‌లో భాగంగా కాకినాడ జిల్లా, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాలు మేరకు ఐసిడియస్ ప్రాజెక్ట్ సిడిపివో దుర్గాదేవి ఆధ్వర్యంలో ఉప్పాడ కొత్తపల్లి జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలలో బాల్య వివాహ ముక్త భారత్ పై మండల స్థాయి బాల్య వివాహ నిషేధ అధికారుకాలకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, డీసీసీబీ చైర్మెన్ తుమ్మల బాబు, మండల ఇంచార్జి జ్యోతుల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఉమ్మడి జాన్, రావు చిన్నారావు ,జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి, పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శ సిహెచ్ ఎస్‌కె దుర్గాదేవి, మెడికల్ ఆఫీసర్ సుష్మ, ఎస్సై వెంకటేష్ పాల్గొన్నారు. అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త భారత్ అనే కాంపెయిన్ 27 నవంబర్ 2025 నుండి 16 మార్చి 2025 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం అన్నారు. బాల్య వివాహాలు నుండి బాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడు పై ఉందని అన్నారు. బాలలను స్నేహ పూరిత వాతావరణంలో తీర్చి దిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగ స్వామ్యం కావాలన్నారు. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను కూడా దూరం చేస్తుంది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలన్నారు. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులకు తెలియ పరచాలని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో దుర్గాదేవి మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన మరియు సహకరించిన లేదా 18 సంవత్సరాలు అమ్మాయికి నిండకుండా, 21 సంవత్సరాలు పూర్తి కాకుండా అబ్బాయికి వివాహం చేసిన బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం లేదా పోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. బాలల విద్య, భద్రత కోసం ప్రతీ పౌరుడు గళాన్ని వినిపించాలని, బాల్య వివాహ ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో బాగంగానే ఈరోజు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తుమ్మల బాబు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుతున్నట్లు సమాచారం తెలిసిన లేదా జరుగుతున్నట్లు చూసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పోలీస్ నెంబర్ 112 లేదా ఉమెన్ హెల్ప్ లైన్ 181కి సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. అనంతరం బాల్య వివాహ వ్యతిరేక నినాదాలు చేస్తూ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి బి వేణుగోపాల్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వీరలక్ష్మి ,సారమ్మా, మానసాదేవీ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు అన్నపూర్ణ, క్రాఫ్ ఎన్జీవో సిఎస్‌డబ్ల్యు చంద్రిక, కూటమి నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణను అలవరుచుకోవాలి

విశాలాంధ్ర - పిఠాపురం : స్థానిక ఆర్ఆర్బిహెచ్ ఆర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా డిసిసిబి చైర్మన్ కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లు క్రమశిక్షణ నేర్చుకోవాలని తద్వారా మీరు చదివిన స్కూలుకి మీ తల్లి దండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయని తెలియజేశారు. కూటమి ప్రభు త్వం ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మధ్య సఖ్యత పెరు గుతుందని తెలిపారు. పట్టణంలోని విద్యార్థులకు ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ అందజేసిన క్రీడ కిట్లును ప్రతి ఒక్కరు వినియోగించుకుని ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండి ఉన్నత స్థాయికి వెళ్లాలని తెలియజేశారు.

విశాలాంధ్ర డా|| బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

విద్యారంగ సంస్కరణల బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే

- కలెక్టర్ మహేష్ కుమార్

విశాలాంధ్ర - అమలాపురం : స్వర్ణాంధ్ర లక్ష్యాలు, విద్యారంగ సంస్కరణలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తూ విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా మెగా పేటీఎం సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కామనగరువు పంచా యతీలోని పితానివారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగాపిటీయం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ఫలాల జాతర మెగా పిటీఎం కార్యక్రమ స్ఫూర్తికి అనుగు ణంగా విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. పిల్లులు తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు మధ్య సత్సంబంధాలతో మెలగాలని సూచిం చారు. జిల్లా వ్యాప్తంగా 1582 పాఠశాలలు 13 జూనియర్ కళాశా లలో మెగా పేటీఎం 3.0 నిర్వహించినట్లు తెలిపారు. మెగా పేటీఎం స్ఫూర్తికి అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అకడ మిక్గా విద్యార్థుల సమగ్ర ప్రగతి నివేదికల హోలిస్టిక్ ప్రోగ్రెస్పై ముఖాముఖి చర్చలు నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిం చడంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలల్లో ఈ ఏడాది కొత్తగా మెగా పేటీఎం ప్రవేశ పెట్టారని, ఇందులో పిల్లలు పరీక్షలు ఎలా రాశారు వారు సాధించిన పురోగతి, పొందిన ఫలితాలు ఇవన్నీ ప్రోగ్రెస్ కార్డుల ద్వారా మార్కులు తెలుసుకోవడమే కాకుండా పిల్లల విద్యాభివృద్ధి, శారీరక ఆరోగ్యం, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగ సమతుల్యత, మేధో సామర్థ్యాలు, సైన్స్ ప్రయోగ సామర్థ్యాలు వంటివన్నీ నమోదుపై చర్చించారన్నారు. విద్యార్థుల ప్రగతి కార్డులు అందజేత, విద్యార్థుల విషయ ప్రగతి సమగ్రాభివృద్ధి, పురోగతి విద్యార్థుల ప్రగతే లక్ష్యంగా ఆద్యంతం సమావేశాలు నిర్వహించారన్నారు. పిల్లల విద్యా విషయక ప్రగతి, వారి పురోభివృద్ధిపై మెగా పీటీఎం-3.0లో చర్చించామన్నారు. కొత్తగా ప్రవేశ పెట్టిన హోలిస్టిక్ కార్డుల్లో పొందుప రిచిన పిల్లల విద్యాభివృద్ధి, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగాలు, సైన్స్ ప్రయోగాల పరిస్థితి, క్రీడల్లో ప్రతిభ, మేధో సామర్థ్యాలు తదితర అంశాల్లో సమగ్ర వికాసంపై సమావేశంలో చర్చించనున్నారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పాజిటివ్ పేరెంటింగ్, భాష, సైన్స్, గణిత సామర్థ్యాలపై చర్చలు నిర్వహిం చారన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం ప్రత్యేక కార్యక్ర మం ఏర్పాటు చేశారన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సమాజ అనుసంధానాన్ని మరింత బలవరిచేలా కార్యక్రమాలు నిర్వ హించారన్నారు. ఈ కార్యక్ర మం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగు పరచడం, విద్యార్థుల వ్యక్తిగత వికా సం, తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంపు లక్ష్యంగా నిర్వహించా రన్నారు. విద్యార్థుల వ్యక్తిగత వికాసం, పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంపు వంటి లక్ష్యాలను సాధించడమే ప్రధాన ఉద్దేశ్యంగా కార్యక్రమాన్ని నిర్వహిం చారన్నారు. పాఠశాలల మౌళిక సదుపాయాలు, బోధన నాణ్యతపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి తెలి యజేయడానికి ఈ కార్యక్రమం ఉత్తమ వేదికగా ఉపయోగ పడిందని పేర్కొన్నారు. డీఈవో షేక్ సలీం భాష ప్రసంగిస్తూ మెగా పేరెంట్- టీచర్ మీట్ ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పాఠశాలల విద్యా ప్రమాణాల పెంపు, తల్లిదండ్రుల భాగ స్వామ్యం మరింత విస్తరించడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, స్కూల్ కమిటీ సభ్యులు, సర్పంచ్ నక్క అరుణ కుమారి విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ బి ద్వారా చేపట్టిన నాబార్డ్ రోడ్లు త్వరితగతిన పూర్తి చేయండి

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో నాబార్డు, ప్రణాళిక నిధులతో చేపట్టిన రహదారుల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆర్ అండ్ బి ఇంజనీర్లును ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారులు భవనాల శాఖ పరిధిలో వివిధ రహదారుల మరమ్మత్తు పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రహదారులు భవనాల శాఖ సుమారు 23 రహదారి అభివృద్ధి పనులను చేపట్టిందని ఈ పనులు పూర్తి చేసేందుకు గడువులు విధించడం జరిగిందన్నారు. టెండర్ దశలో ఉన్న పనులు, నిధులు మంజూరు అంశాలపై కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రహదారి నిర్మాణాలు చేపట్టిన ప్రాంతాలను పరిశీలించారు. రోడ్డు అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాల పాటింపు అత్యంత ముఖ్యమని తెలిపారు. రోడ్డు నిర్మాణంలో నిర్దేశిత ప్రమాణంలో నాణ్యమైన మెటీరియల్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. టెండర్లో నిర్దేశించిన ప్రకారం డిజైన్, థర్డ్ పార్టీ ఆడిట్ల ద్వారా నాణ్యతా పరీక్షలు నిర్వహించాలన్నారు. కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు పూర్తి పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. నాణ్యతలో లోపాలు గమనిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. శాస్త్రీయ సర్వేలు, ఎఎఐ వంటి మెటీరియల్ నిర్దేశిత ప్రమాణంలో వాడుతూ పొరల మధ్య మెటీరియల్ ఉపయోగం ద్వారా రోడ్లు దీర్ఘకాలంగా పది కాలాల పాటు నిలిచేలా పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం చేయాలన్నారు నాణ్యత ప్రమాణాల పాటింపు పాటింపు ద్వారా జిల్లా వ్యాప్తంగా నాణ్యత ప్రమాణాలతో రోడ్లు, సురక్షిత ప్రయాణాలకు అనువుగా తీర్చిదిద్దాలన్నారు. రోడ్ల నిర్మాణాలలో నాణ్యతకు పెద్దపీట వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈబి రాము, డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే-కూటమి ప్రభుత్వం ధ్యేయం

విశాలాంధ్ర - ఐ పోలవరం : ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మురమళ్ల కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల వేదిక నిర్వహించారు. ప్రజలు ఎమ్మెల్యే కార్యాల యంలో తమ అర్జీలతో నేరుగా పాల్గొని తమసమస్యలను వివరిం చారు. ప్రజా అర్జీలు, పిర్యాదులు, వినమ్రతలు స్వీకరించిన ఎమ్మెల్యే సుబ్బరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందనీ, ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను తెలియజేయాలనీ, ప్రతి ఫిర్యాదును వ్యక్తిగతంగా పరిశీలించి, త్వరగతిన పరిష్కారం అయ్యేలా చూస్తాం అని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలనుంచి గ్రామ, మండల అభి వృద్ధి పనుల వరకు ప్రభుత్వం సమగ్రంగా పని చేస్తోందని పేర్కొ న్నారు. ప్రజల సూచనలు, ఫిర్యాదులు ప్రభుత్వానికి మార్గదర్శ కాలుగా పనిచేస్తాయని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారమైతేనే మంచి పాలన సాధ్యమవుతుందనీ, ప్రజాధారిత పాలన అందిం చడమే కూటమి ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, కూటమినేతలు, కూటమి కార్యకర్తలు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

పాశర్లపూడిలో కొబ్బరి తోటలను పరిశీలించిన బృందం

విశాలాంధ్ర - మామిడికుదురు : పాశర్లపూడిబాడవలో ఓఎన్జీసీ డ్రిల్లింగ్ సైట్లు ఇతర కార్యకలాపాల వల్ల కొబ్బరి తోటలు దెబ్బతింటున్నాయని, వరి పంట పాడైపోతోందని రైతులు చేసిన ఫిర్యాదుపై అధికారులు స్పందించారు. జిల్లా కలెక్టర్ వి మహేశ్ కుమార్ ఆదేశాల మేరకు ఏడుగురు సభ్యుల బృందం శుక్రవారం దెబ్బతిన్న కొబ్బరి తోటలు, వరి పొలాలను పరిశీలించింది. గత 16 ఏళ్ల నుంచి ఓఎన్జీసీ డ్రిల్లింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోం దని దాని వల్ల సుమారు 400 ఎకరాల్లో వరి పంటతో పాటు కొబ్బరి తోటలు దెబ్బతిన్నాయని రైతులకు జిల్లా కలెక్టర్కు ఇటీవల మొర పెట్టుకు న్నారు. దీనిపై అమలాపురం ఆర్డీఓ కె మాధవి. హార్టీ కల్చర్ జేడీ బీవీ రమణ, అగ్రి కల్చర్ జేడీ డి బోసుబాబు, తహసీల్దార్ పి సునీల్ కుమార్, ఏఓ ఎన్వివీ సత్యనారాయణ. డైన్స్, పొల్యూషన్ బోర్డు, ఓఎన్జీసీ అధికారులు పాల్గొన్నారు. మోడు వారిని కొబ్బరిచెట్లు పరిశీలించారు. దెబ్బ తిన్న వరి పొలాలను స్వయంగా చూశారు. రైతుల నుంచి వివరాలు సేకరించారు. తాము ఓఎన్జీసీ కార్యకలాపాలు, డ్రిల్లింగ్ పరిశోధనల వల్ల తీవ్రంగా నష్టపోతున్నా మన్నారు. ముంపు సమస్యతో పాటు కాలుష్యం వంటి సమస్యలు ఎదుర్కొంటు న్నామని వాపోయారు. ఓఎన్జీసీ వల్ల నష్ట పోయిన వరి, కొబ్బరి పంటలను పరిశీలిం చామని, రైతులు ఎదుర్కొంటున్న సమస్య లను తెలుసుకున్నామని. వీటిని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి సమస్య శాశ్వత పరిష్కా రానికి చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ కె మాధవి తెలిపారు.

సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు



విశాలాంధ్ర - ఆత్రేయ పురం : వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యా నందరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన నియోజక వర్గ ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని వివిధ సమస్యలపై సమగ్ర నివేదికను ముఖ్యమంత్రికి సమర్పిం చారు. కొత్తపేట ప్రభుత్వాసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టు లను తక్షణం భర్తీ చేయాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వైద్య సిబ్బంది కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నియామకాలు జరిగితే ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని వివరించారు. అదే విధం గా ఆత్రేయపురం మండలంలోని ఉచ్చిలి, వసంతవాడ పంపింగ్ స్కీములు పలుచోట్ల దెబ్బతిన్న విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. సాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు పునరుద్ధరణ, మరమ్మత్తుల కోసం అత్యవసర నిధులు కేటాయించాలని ముఖ్య మంత్రిని కోరారు. వ్యవసాయం ప్రధానంగా ఆధారపడిన ఈ ప్రాం తంలో పంపింగ్ స్కీముల పునరుద్ధరణ అత్యంత కీలకమని తెలి పారు. ఇంకా, నియో జకవర్గంలోని పేద కుటుంబాలు ఎదుర్కొం టున్న వైద్య ఖర్చులను తగ్గించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూ రుకు సంబంధించిన పలు దరఖాస్తులను కూడా ఎమ్మెల్యే చంద్ర బాబునాయుడుకు అందజేశారు. తాను సమర్పించిన వినతులపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని త్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే బండారు సత్యా నందరావు తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన మరోసారి హామీ ఇచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర - ఆలమూరు : సదుపాయాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లల బంగారు భవిష్యత్తు అని ప్రత్యేక ప్రత్యూష అభివృద్ధి అధికారి ఏ రాజు పేర్కొన్నారు. ఆలమూరు మండలం లోని కొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ ల్యాబ్లో ఆటల పోటీలు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రత్యేక శిక్షణ బోధన కలిగిన ప్రభుత్వ పాఠ శాలలోనే చదివించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి అని మండల అభివృద్ధి అధికారి పాఠశాల ప్రత్యేక అధికారి ఏ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి వన్ బి అప్పాజీ, పాఠశాల పూర్వ విద్యార్థి పాఠశాల దాత వంటి పెల్లి పాపారావు, విద్యా కమిటీ చైర్మన్ ఎన్ వరలక్ష్మి, గ్రామ సర్పంచ్ లావణ్య, కుమార్ రాజా, కోప్టెడ్ మెంబర్ చల్ల బాబ్ విద్యార్థుల తల్లిదండ్రులు.

జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించండి

-ఎంపీ హరీష్ బాలయోగి

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కోరారు. ఢిల్లీలోని గడ్కరీ కార్యాలయంలో కలసి జిల్లాలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లానన్నారు. రావులపాలెం నుంచి అమలాపురం వరకు నూతనంగా నిర్మించ తలపెట్టిన జాతీయ రహదారి రూపకల్పన పనులను వేగవంతం చేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే యానాం-సుకరపాలెం వద్ద జాతీయ రహదారిలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో స్థానికులు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్యను పరిష్కరించాలని కోరారన్నారు. 216 ఎ జాతీయ రహదారిలో జొన్నాడ మరియు ఇతర ప్రాంతాల్లో ఫ్లై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పురోగతిని వేగవంతం చేయాలని మంత్రి గడ్కరీని కోరినట్లు ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

ధర్మపాల్కు కమిషనర్ పరామర్శ

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : అమలాపురం రూరల్ మండలం, సాకుర్రు గ్రామంలో చేతి లెగ్గమెంట్ గాయం అయిన కారణంగా వైజాగ్ కిమ్స్ హాస్పిటల్లో ఆపరేషన్ చేయించుకుని సాకుర్రు స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ని పరామర్శించిన, అమలాపురం మునిసిపల్ కమిషనర్, సాకుర్రు గ్రామ జడ్పీ హైస్కూల్ మెగా పెరంట్స్ టీచర్స్ స్పెషల్ ఆఫీసర్ నిర్మల్ కుమార్, అమలాపురం డిఎల్పిఓ పెట్టా బొజ్జిరాజు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చోల్లంగి సాయిబాబా, యూనిట్ ఇంచార్జ్ ముత్తాబత్తుల రమణ, అజ్జరపు శేషులు, దారా బాలకృష్ణ, నాగాబత్తుల శివ, ములపర్తి వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - అమలాపురం రూరల్ : అమలాపురం మండలం బండారులంక గ్రామ పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లితండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన స్థానాలకు వెళ్లాలంటే తల్లితండ్రులు తమ పిల్లల మీద శ్రద్ధ తీసుకోవాలని, అదేవిధంగా ఉపాధ్యాయులకు కూడా సహకారం అందించాలని అప్పుడే మన పిల్లలు ఉన్నతమైన విద్యను అభ్యసించే విధంగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ బొట్టు సుజాత , బాసిన శివన్నారాయణ, పిచ్చిక వెంకన్న, చింతపట్ల గంగా సత్యనారాయణ, ఉప్పుగంటి భాస్కరరావు, కొండ శ్రీను, కాసిన బాబి, మరియు విద్యా కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, బాల, విద్యార్థినీ. విద్యార్థిని తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యావిధానాన్ని బలోపేతం చేయాలి

విశాలాంధ్ర - ఐ పోలవరం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 ప్రభుత్వ విద్యా విధానానికి బలోపేతం అవుతుందని ఆర్జెడి జి నాగమణి తెలిపారు. ఐ పోలవరం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విధి సురేష్ బాబు అధ్యక్షతన శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రాంతీయ విద్యా సంచాలకులు జి నాగమణి హాజరై ప్రభుత్వ విద్యావ్యవస్థలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ విద్యార్థుల వికాసానికి ఊతం ఇచ్చినట్లు అవుతుందన్నారు. విద్యావ్యవస్థలో ప్రధానంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, మరియు ఉపాధ్యాయులు సమ్మేళనం కీలకమని ఇలాంటి కార్యక్రమాలు విద్యావ్యవస్థ బలోపేతానికి శ్రీకారం చేయడం శుభ పరిణామం అన్నారు. అనంతరం సమావేశానికి విచ్చేసిన విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, నాయకులు, స్కూలు ఎస్ఎంసి చైర్మన్, మెంబర్స్ స్కూల్లో, ఫిజిక్స్ ల్యాబ్ బయాలజీ ల్యాబ్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రయోగశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ , సమగ్ర శిక్షణ ఏపీసి మమ్మి, సీఎమ్ఓ బొరుసు సుబ్రమణ్యం, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బొలిశెట్టి వీర్రాజు, కో ఆప్టెడ్ మెంబర్ సూరిబాబురాజు, బొంతు వరప్రసాద్, మద్దిరెడ్డి కుమార్, సీతారాం, హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొలంబడి క్షేత్ర దినోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర - రామచంద్రపురం : పొలంబడి ముగింపు కార్యక్రమంలో భాగంగా మేలైన యాజమాన్య పద్ధతుల పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి అశోక్ అధ్యక్షతన తర్లంపూడిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు తమ స్పందన తెలియజేస్తూ పొలంబడి ద్వారా ఎరువులు , పురుగుమందులు ఖర్చులు సుమారు ఎకరాకు 5000 నుండి 6000 రూపాయల వరకు పెట్టుబడి ఆదా అయిందని, అలాగే పొలంబడి యొక్క విశిష్టతను, ముఖ్య ఉద్దేశాన్ని రైతులే స్వయంగా వివరించారు. మారుతున్న ఆహారపు అలవాట్లు అనుసరించి రైతులు కూడా వ్యవసాయంలో ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి వ్యవసాయం చేయాలని వ్యవసాయ అధికారి అశోక్ సూచించారు. ఈ కార్యక్రమంలో మామిడాడ ఎంపీటీసీ గొల్లపల్లి సింహాద్రి, ఏఈఓలు ప్రశాంత్, శ్రీనివాస్ వర్మ, రైతులు వీరబోయిన వెంకట్రావు, పెంకే అప్పారావు, కొండమూరి భద్ర రావు, కొండమూరి సరేష్ వ్యవసాయ అసిస్టెంట్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్ కోసమే మెగా పేరెంట్స్ మీట్

విశాలాంధ్ర - రాజోలు : విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం సమున్నత లక్ష్యంతో కూటమి ప్రభుత్వం మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాజోలు ఎంపీపీ కదలి దుర్గ మోహన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పొన్నమండ శ్రీ రామకృష్ణ ప్రజా పరిషత్ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమంలో వారిరువురూ పాల్గొని పిల్లలు వేసిన చిత్రలేఖలు, సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన విద్యార్థిని విద్యార్థులను, దీనికి ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకునే విధంగా ప్రభుత్వపరంగా తల్లికి వందనం పథకం ద్వారా 15000 రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిదంగా పిల్లలు పూర్తిగా చదివు మీద దృష్టి పెట్టే విధంగా మధ్యాహ్నం డొక్కా సీతమ్మ పేరుమీద భోజనం పెట్టడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో పిల్లలకు స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్, బుక్స్ అందజేసి తల్లిదండ్రుల మీద భారం పడకుండా ప్రభుత్వం అందజేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంత్రావు, సత్యనారాయణ, తాడి సత్యనారాయణ, గుబ్బల సత్యనారాయణ, సత్యబాబు, పట్టాభి రామ్ తదితరులు పాల్గొన్నారు.

తీరభద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించండి

జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు

విశాలాంధ్ర - కాకినాడ : సముద్ర తీరంలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా తీరభద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట్రావు అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లాస్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారి, ఏపీ మెరైన్ సెక్యూరిటీ పోలీస్ అడిషనల్ ఎస్పీ మధుసూదనరావు, మత్స్య, ఇండియన్ కోస్ట్ గార్డ్, కాకినాడ పోర్టు, నేవీ తదితర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. సముద్ర తీర భద్రతపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ సముద్ర తీర ప్రాంతాల్లో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నందున అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. పండుగల సందరాల్లో ఎక్కువ సంఖ్యలో ప్రజలు సముద్ర తీరానికి వస్తున్నారని, అదేవిధంగా మత్స్యకారులు వేట సందరాల్లో ఎటువంటి మరణాలు సంభవించకుండా తీర భద్రత సిబ్బంది ఇతర శాఖల సిబ్బందిని సమన్వయం చేసుకొని షెడ్యూల్ ప్రకారం పెట్రోలింగ్ చేయాలన్నారు. సముద్ర స్నానాల సమయంలో ప్రజలు సముద్రం లోపలికి ఎక్కువగా వెళ్లకుండా భద్రతా సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. మత్స్యకారులు వేట సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణ మార్పులపై మత్స్యకార ప్రాంతాల్లో అధికారుల బృందం నిరంతరంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు. అదేవిధంగా గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలన్నారు. కాకినాడ ఎన్టీఆర్ బీచ్, సూర్యారావు పేట, ఉప్పాడ బీచ్ల వద్ద మరింత సమర్థవంతంగా భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. సమావేశంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ అడిషనల్ ఎస్పీ మధుసూదన్ రావు, ఇంటెలిజెన్స్ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రవీణ్, వాకలపూడి మెరైన్ సీఐ టి రామ్మోహన్ రెడ్డి, వాడలరేవు సిఐ ఎంవిఎస్ఎన్ మూర్తి, ఫోర్ట్ సిఐ పి సునీల్ కుమార్, ఫోర్ట్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, కోస్ట్ గార్డ్ నుండి దేవకరన్, నావి నుండి రాకేష్, కస్టమ్స్ నుండి ధనుంజయ్, మత్స్య శాఖ అధికారులు, ఇతర మెరైన్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం ఘటన బాధాకరం

- టీడీపీకి సంబంధం లేదు

- రాష్ట్ర కార్యదర్శి నాగిడి

విశాలాంధ్ర - కాట్రేనికోన : ముమ్మిడివరం గురుకుల పాఠశాల విద్యార్థినికి జరిగిన ఘటన బాధాకరమని, తెలుగుదేశం పార్టీకి సంబంధం లేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు ఖండించారు. శుక్రవారం సాయంత్రం కాట్రేనికోనలో ఆయన స్వగృహం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కేసులో నిందితుడైన మోకా గిరిని కఠినంగా శిక్షించాలన్నారు. పార్టీ సభ్యత్వం ఉన్నంత మాత్రాన తప్పు చేసిన ఎవరిని తెలుగుదేశం పార్టీ వెనకేసుకు రాదని నిందితుడి పై పొక్సో కేసు నమోదు అయిందన్నారు. నిందితుడు గిరిని టిడిపి పార్టీ నుంచి తొలగించడం జరిగింది అన్నారు. వైసీపీ పార్టీ గుండాలు, దొంగలకు మద్దతు పలుకుతుందని టిడిపి ఆ విధానానికి విరుద్ధమన్నారు. దువ్వూరి శ్రీనివాస్, అంబటి రాంబాబు, అనంతబాబు తదితరులపై వచ్చిన ఆరోపణలు, కేసులు వచ్చినా వైసిపి అధినేత జగన్ ఏ చర్య తీసుకోలేదని నాగిడి ఏద్దేవా చేశారు. కాట్రేనికోన టిడిపి అధ్యక్షులు, చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్ మాట్లాడుతూ విద్యార్థినికి అన్యాయం జరిగితే వైసిపి తప్పుడు ప్రచారం చేస్తూ రాద్ధాంతం చేస్తోందన్నారు. ప్రజా ప్రతినిధుల పక్కన ఫోటోలు తీయించుకోవడం నేడు సహజమేనని, గతంలో మాజీ సీఎం జగన్ పక్కన ఫోటోలు తీయించుకుని పలు కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. మాజీ జెడ్పిటిసి ఇసుక పట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ సంఘటనపై తెలుగుదేశం పార్టీ వెంటనే స్పందించింది అన్నారు. వైసిపి ఫోటోలు మార్ఫింగ్ చేసి ప్రచారం చేసుకోవడం తగదని, వైసీపీ పాలనలో ఏనాడైనా తప్పును తప్పుగా ఖండించి చర్యలు తీసుకున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో తిరుమాని వీరబాబు, అంగాని సత్యనారాయణ, వీరబాబు, బొక్కా చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి బాపిరాజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణపవరం సొసైటీ చైర్పర్సన్ కూసంపూడి సురేంద్రకుమార్ రాజు, జనసేన మండల నాయకుడు తోట శీను,సీతయ్య పల్లి వేంకటేశ్వరరావు, ధనేష్ వర్మ, వేగేశ్న రామచంద్రరాజు, బంగారాజు తల్లిదండ్రులు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

జనార్ధనవరంలో మెగా పేరెంట్స్ డే

విశాలాంధ్ర - చాట్రాయి: చాట్రాయి మండలం జనార్ధనవరం గ్రామ మెయిన్ స్కూల్,తూర్పు హరిజనవాడ స్కూలులో మెగా పేరెంట్సు, టీచర్స్ మీట్ నిర్వహించారు. విద్యా కమిటి వైస్ చైర్మన్ చీపు శ్రావణి, ప్రధాన ఉపాధ్యాయులు, టీచర్లు ముఖ్య అతిథులుగా గ్రామ టిడిపి అధ్యక్షులు మదాసు చిన్నపుల్లయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి బలుసూరి రత్తయ్య, గ్రామ కోశాధికారి వంగల రమేష్, వంగల శ్రీనివాసరావు ,కాసగాని సర్వేశ్వరరావు, స్కూల్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో సమూల మార్పులు

విశాలాంధ్ర - చాట్రాయి: 17 నెలల చంద్రబాబు పాలనలో చాట్రాయి మండలంలో పేద పిల్లల కోసం పెద్ద ఎత్తున ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసినట్టు తెలుగుదేశం పార్టీ చాట్రాయి మండల అధ్యక్షులు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు గుర్తు చేశారు. శుక్రవారం మండలం లోని ఆరుగొలను పేట గ్రామంలో మెగా పేరెంట్స్ డే కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో జరిగిన అనేక మార్పులను గుర్తు చేశారు. పిల్లలు చదువు పైన వ్యక్తిగత శ్రద్ధ చూపాలన్నారు.

చనుబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో :చాట్రాయి మండలం చనుబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్‌డేకు తెలుగు రైతు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకోవడం ద్వారా ఆర్థిక అభ్యున్నతిని పేదరికం అధిగమించడం ఓ గొప్పఅవకాశం అన్నారు. ప్రతి విద్యార్థి దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాలం చాలా విలువైనది అని దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

విశాలాంధ్ర - కలిదిండి: ప్రభుత్వ పాఠశాలలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య ను అందిస్తున్నారని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని రాష్ట్ర చేపల రైతు సంఘం అధ్యక్షులు మరియు పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ నంబూరి. వెంకట రామరాజు (తాడినాడ బాబు) తల్లిదండ్రులకు సూచించారు. శుక్రవారం మండలంలోని తాడినాడ శ్రీ అల్లూరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చారని తెలిపారు.40 ఏళ్ల క్రితం అల్లూరి కృష్ణంరాజు, దాతల సహకారంతో ఈ పాఠశాల నిర్మాణం జరిగిందని తెలిపారు. సమాజం విద్యార్థులపై ఆధారపడి ఉందని, అందరూ కలిసికట్టుగా పని చేస్తే విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించగలమన్నారు. క్రాఫ్ట్ ఎగ్జిబిషన్లో గెలుపొందిన విద్యార్థులకు క్రాఫ్ట్ మాస్టర్ గొరిపర్తి వెంకట్ రెడ్డి ఆర్థిక సహకారంతో రూ .10 వేలు విలువగల గిఫ్ట్ లను విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. అనంతరం పాత్రికేయులు ఉమ్మడి కృష్ణాజిల్లా ఏపీయుడబ్ల్యూజే యూనియన్ కార్య నిర్వాహక కార్యదర్శి, కలిదిండి మండల అధ్యక్షులు అంకె రామారావు (రాము) సిద్దాబత్తుల వెంకట శ్రీనివాసరావులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎ జీ.వి రమణారావు, సర్పంచి తాడి శ్రీనివాసరావు, అభివృద్ధి కమిటీ సభ్యులు నంబూరి. సీతారామరాజు, కొత్తపల్లి రంగరాజు, అల్లూరి నరసింహారాజు, ఎస్ఎంసి చైర్మన్ సింహాద్రి అప్పారావు, పంచాయతీ కార్యదర్శి ఎం.డి నశ్రీన్ బేగం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భీమడోలు మండల వ్యాప్తంగా పండుగ వాతావరణంలో మెగా పీటీఎం

విశాలాంధ్ర-భీమడోలు: భీమడోలు మండల వ్యాప్తంగా మెగా పీటీఎం కార్యక్రమం శుక్రవారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న 40 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలను సందర్శించారు. ఈమేరకు విద్యార్థి ప్రగతిని, పాఠశాలలోని సౌకర్యాలు, అభివృద్ధిని ఉపాధ్యాయులు వివరించారు. పలువురు విద్యార్థులు తయారుచేసిన పలు ప్రాజెక్టలను అతిధులు, పేరెంట్స్ వీక్షించారు. భీమడోలు హైస్కూలులో హెచ్ఎం పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో భీమడోలు జడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగా, ఏఎంసీ చైర్మన్ శేషగిరి, ఎంఈవోలు శ్రీనివాసరావు, భాస్కరకుమార్ పాల్గొని, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రతిజ్ఞ చేసారు. పాఠశాల ప్రగతిని సౌకర్యాలను, సమస్యలను హెచ్ఎం పద్మజ వివరించారు. మెగా పీటీఎం కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు అహ్మద్, జనసేన, టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షులు ప్రత్తి మదన్, కరణం పెద్దిరాజు, మూర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ, టీడీపీ, జనసేన,నాయకులు పాల్గొన్నారు.



డా. బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో : డా. బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో జరిగిన పేరెంట్స్ డే మీటింగ్‌కు సర్పంచ్ రహీమాబేగం హసేన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలను శాసనసభ్యులు ధర్మరాజు సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం విద్యార్థినులకు బహుమతులు అందచేసి, వారు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భారతి, పంచాయతీ కార్యదర్శి యు. జయరామకృష్ణ, వార్డు సభ్యులు అనంతమ్మ, భీమడోలు రామకృష్ణ, కూటమి నాయకులు మద్దు శ్రీనుబాబు, రాజేష్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు

ఎమ్మెల్యే చింతమనేని, కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర-దెందులూరు: ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరిచేందుకు పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు ఎంతగానో దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక గారపాటి హైమావతి దేవి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ లో శుక్రవారం పండుగ వాతావరణంలో జరిగిన మెగా పిటిఎం -3.0 కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని ప్రతీ తల్లితండ్రులు తెలుసుకుని వాటిని మెరుగుపరచుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చున్నారు.గత జులై, 10వ తేదీన జిలాల్లోని అన్ని ప్రభుత్వ, పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన మెగా పిటిఎం -2.0 కార్యక్రమం మంచి ఫలితాలు ఇచ్చిందన్నారు. విద్యావ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిందని, వాటిని అందిపుచ్చుకుని విద్యార్థులు ఉజ్వల భవితను సాధించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత స్థాయిని సాదించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల అభ్యాసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటిని మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులతో చర్చించేందుకు పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు మంచి వేదికన్నారు. పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేదుకు ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్య శాఖాధికారి వెంకట లక్ష్మమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడీ సత్యనారాయణ ఐసిడిఎస్ శారద, జిల్లా బాలల సంరక్షణాధికారి సూర్యచక్రవేణి, తహసీల్దార్ సుమతి, ఎంఈఓ ఏ .వి. ఎన్ .వి. ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లపట్ల విజయ్ కుమార్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బొత్సా కిషోర్, సర్పంచ్ తోట ఏసమ్మ ప్రభృతులు పాల్గొన్నారు.

మొబైల్ టవర్లను త్వరితగతిన ఏర్పాటు చేయండి

మంత్రి పెమ్మసానితో ఎంపీ మహేష్

విశాలాంధ్ర -ఏలూరు : ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఎప్పటి నుండో పెండింగ్‌లో ఉన్న బిఎస్ఎన్ఎల్ మొబైల్ టవర్ల ఏర్పాటు అంశంపై అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. శుక్రవారం పార్లమెంటులో కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ జిల్లా పరిధిలో కొన్ని ప్రాంతాలలో మొబైల్ నెట్వర్క్ కవరేజ్ సరిగా లేని విషయాన్ని, కొత్త మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలని గతంలోని కోరగా, కేంద్రం అంగీకరించిన విషయాన్ని కూడా మంత్రి పెమ్మసానికి గుర్తు చేశారు. సిగ్నల్ నెట్ వర్క్ కనెక్టివిటీ సమస్యల వల్ల ఈ గవర్నెన్స్ సహా బ్యాంకింగ్ సేవలు మరియు ఇతర ప్రభుత్వ ప్రజా అవసరాలు, గ్రామీణ అభివృద్ధి సేవలు ప్రభావితం అవుతున్న విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కేంద్రమంత్రికి వివరించారు. అనేక గ్రామీణ, సెమీ అర్బన్ మండలాల్లో కొత్త బిఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు కేంద్ర స్థాయిలో ఆమోదం కోసం చాలా కాలంగా పెండింగ్లో ఉన్న విషయాన్ని ఎంపీ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి పెమ్మసాని వీలైనంత త్వరలో మొబైల్ టవర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎంపీ కృషితో తొందరలోనే ఏలూరు పార్లమెంటు పరిధిలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తున్నారు.

ఘనంగా ఆత్మీయ మెగా ఉపాధ్యాయ పేరెంట్స్ మీటింగ్

విశాలాంధ్ర- పాలకోడేరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మెగా ఆత్మీయ ఉపాధ్యాయ, తల్లిదండ్రుల సమావేశం(3.0) పాలకోడేరు మండలంలోని వివిధ పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మండలంలోని వేంద్ర ఉన్నత పాఠశాలలు తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులకు విద్యా కమిటీ సభ్యులకు,ప్రజా ప్రతినిధులు, అధికారులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం స్వాగతం పలికారు. తొలుత ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులతో హెూలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డు పై చర్చ జరిపి అసెస్మెంట్ బుక్లెట్ పై వివరించారు. ఎఫ్. ఎల్. ఎం. పై గుడ్ టచ్, బ్యాడ్ టచ్, కెరియర్ గైడెన్స్, మానసిక ఆరోగ్య కౌన్సిల్, నైపుణ్య విద్య, మాదక ద్రవ్య దుర్వినియోగం, బాలికల విద్యపై ప్రదర్శించిన వీడియో దృశ్యాలు, బోధనోపకరణాల ఎగ్జిబిషన్, లైబ్రరీ పుస్తకాల ప్రదర్శన తల్లిదండ్రులను, ప్రజా ప్రతినిధులను ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రధానోపాధ్యాయులు అధ్యక్షునిగా నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక అధికారిగా విచ్చేసిన జి. ఎస్. డబ్ల్యు. ఎస్ అధికారి ఎ. కోదండరామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ముందుకు తీసుకువెళ్లాలని సంకల్పంతో పనిచేస్తున్నారని అన్నారు. సర్పంచ్ కడలి నాగేశ్వరి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని, అలాంటి చదువును పిల్లలకు అందించడానికి తల్లిదండ్రులను తమ పిల్లలను విధిగా పాఠశాలకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వి వి శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ కడలి వెంకట పణి కుమార్, ఉపాధ్యాయులు, పంపన సాయిబాబు, ఎమ్మెస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నడపాలి

మాజీ మంత్రి కారుమూరి

విశాలాంధ్ర- తణుకు: ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం చేయకుండా ప్రభుత్వమే నడపాలని మా నినాదం అని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కోటి సంతకాల సేకరణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మెడికల్ కళాశాలలో ప్రైవేట్ పరం కాకుండా ఉంచాలని ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నియోజవర్గంలో కోటి సంతకాల సేకరణ నిర్వహించినట్లు చెప్పారు. ప్రజలు చేసిన సంతకాలను తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయానికి తర్వాత జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్ కు అందజేసే ప్రక్రియ జరుగుతుందని అన్నారు. వైసిపి నాయకులు గుడ్లూరు సీతారాం, మారిశెట్టి శేషగిరి, వెలగల సాయిబాబా రెడ్డి పైబోయిన సత్యనారాయణ, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మండవల్లిలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్

విశాలాంధ్ర-మండవల్లి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ ప్రిన్సిపాల్ ఎల్. శాంసన్ రాజు అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసానికి ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం,కాంపిటేటివ్ మెటీరియల్ వంటి అనేక సౌకర్యాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వీటిని సమర్థంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.మండల ఎంపీపీ పెద్దిరెడ్డి రాము ప్రభుత్వ సదుపాయాలు గ్రామీణ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారాయని అన్నారు. కార్యక్రమంలో మెండా ఝాన్సీ,ముళ్ళపూడి సత్తిబాబు, గుడివాడ చిట్టిబాబు, చాబత్తిన విజయ్, గుడివాడ గణేష్, వీరవల్లి శివయ్య, మెండా సురేష్ బాబు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జి.వి ఎస్.వి ఆర్.ఎంలో పేరెంట్స్ మీట్

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు పట్టణ పరిధిలోని జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ లో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పిఎంసి చైర్మన్ కరణం పాపారావు ఆధ్వర్యంలో జరిగింది. పాఠశాలకు ముఖ్య అతిథులుగా ధనాని సూర్య ప్రకాష్, మజ్జి శంకరం హాజర య్యారు. ఈ సందర్భంగా పేరెంట్స్‌ను ఉద్దేశించి కార్యక్రమ నిర్వాహకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని చెప్పారు. విద్యార్థుల ప్రదర్శించిన ప్రాజెక్ట్ వర్క్, తదితర అంశాలపై అభ్యాసన కృత్యాలు సాధించడంలో తల్లిదండ్రుల సహకారం ఎంతగానో అవసరం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం దాత దా ఎస్.వి రంగారావు, బాలి ఏడుకొండలు సమకూర్చిన శుభదిన్ భోజనాలను విద్యార్థులకు వారి తల్లులకు వడ్డించారు. తల్లిదండ్రులకు పి. యన్.డి.వి. వరప్రసాద్ సహకారంతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు జి. వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, లీలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆక్యుపంచర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -నరసాపురం: దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యేలు కొత్తపల్లి జానకిరామ్, బండారు మాధవ నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక మహిళా సంఘ భవనంలో రాయల్ వశిష్ట క్లబ్ అధ్యక్షులు జక్కం బాబ్జి, క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆక్యుపంచర్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రముఖ వైద్యులు, రాయల్ క్లబ్ ల జాతీయ అధ్యక్షులు డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సేవా దృక్పథం కలిగిన బాబ్జి సమాజంలోని పేదలు, సంఘీయుల అభ్యున్నతి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ సిరిగినేడి రాజ్యలక్ష్మి, ఆక్యుపంచర్ వైద్యురాలు అరుంధతి మాట్లాడుతూ ఆక్యుపంచర్ వైద్యం విశిష్టతను వివరించారు. భవిష్యత్తులో జక్కం బాబ్జి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయల్ వశిష్ట క్లబ్ కార్యదర్శి పులి భుజంగారావు, కోశాధికారి దేవి రెడ్డి ధర్మారావు, నాయకులు అందే కృష్ణ, కోపల్లి శ్రీనివాస్, ఆరేటి మృత్యుంజయ, పులపర్తి కుమార్ రాజా, కాపు వనిత క్లబ్ అధ్యక్షురాలు స్వర్ణలత, కార్యదర్శి భరణి భరిణి, కొండవీటి రత్తయ్య, నరసింహమూర్తి, మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్య పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - నరసాపురం :సమస్యలు పరిష్కారానికి అధికారుల తో మాట్లాడి చర్యలు చేపడతామని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక వేదిక "గ్రీవెన్స్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో వినతులు స్వీకరించి మాట్లాడారు. ప్రజలు, కార్యకర్తల అధిక సంఖ్యలో తరలివచ్చి వినతులు, ఫిర్యాదులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఎ ఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ), మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, మండల టీడీపీ అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నియమాకంపై హర్షం

విశాలాంధ్ర-కైకలూరు: డి.ఎస్.సి., ద్వారా ఉపాధ్యాయుల నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పలువురు వక్తలు పేర్కొన్నారు. కొల్లేటికోట హై స్కూల్‌లో మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి కైకలూరు నియోజకవర్గం కోకన్వీనర్ బలే ఏసు రాజు, సర్పంచ్ సముద్రుడు, మరో ముఖ్య అతిథి చింతపల్లి వెంకటనారాయణ,జల్లూరి వెంకన్న,పందిరి పెల్లి గూడెం గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధాన ఉపాధ్యాయులు హాజరయ్యారు. యేసురాజు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలు నుండి కొల్లేటికోట హై స్కూల్ నందు ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు పడ్డామన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ చొరవతో డి.ఎస్.సి., నిర్వహించి ప్రతి స్కూల్లో అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులను నియమించడం ప్రభుత్వానికి గర్వకారణం అని ఆయన కొనియాడారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు,అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు, అంగనవాడి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ ద్వారా 2లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత చంద్రబాబుదే : మంత్రి రామానాయుడు

విశాలాంధ్ర - పోడూరు: పోడూరు మండలం జిన్నూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్, టీచర్ కమిటీ సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకపోయినా నేడు మొదటి సంవత్సరంలోనే 16వేల టీచర్ పోస్టులు భర్తీ చేసినట్టు తెలిపారు. కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే, అంతమందికి తల్లికి వందనం ద్వారా రూ.15వేలు అందజేస్తున్నామన్నారు. డీఎస్సీ ద్వారా రెండు లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని చెప్పారు. పలువురు టీడీపీ నేతలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పేదలకిచ్చిన భూముల్లో చెట్లు తొలగించాలి

విశాలాంధ్ర- ఉంగుటూరు : వైసీపీ హయాంలో పేద ప్రజలకు ఇచ్చిన భూములలో చెట్లు తొలగించి లబ్ధిదారులకు స్థలాలు చూపించాలని ఉంగుటూరు మండల ఎంపీటీసీ చాంబర్ అధ్యక్షులు, నారాయణపురం ఎంపీటీసీ సభ్యుడు బండారు నాగరాజు మండల సమావేశంలో అధికారులను ప్రశ్నల వర్షం కురిపించారు . శుక్రవారం ఉంగుటూరు మండల పరిషత్ హాలులో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగింది. స్థలాలు ఇచ్చి సంవత్సరాలు దాటుతున్నా నేటికీ ఆ భూములలో చెట్లు ఎందుకు నరక వేయలేదని, దానికి ఎవరు బాధ్యత అని నాగరాజు అన్నారు. గత పాలనలో అప్పటి నాయకులు చెట్లు తొలగింపులో ఎస్టిమేట్ వేయటం వలన చెట్లు నరికివేతంలో జాప్యం జరిగిందని ఎన్నికల డిటి పోతురాజు సమాధానం ఇచ్చారు. నీలాద్రి పురం గ్రామ సర్పంచ్ చదలవాడ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ....గృహాలు నిర్మించుకొని సంవత్సరాలు దాటుతున్నా నేటికీ బిల్లులు రాలేదని సమావేశంలో హౌసింగ్ ఏఈ సతీష్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో 50 మంది లబ్ధిదారులకు గృహ బిల్లులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని సమావేశంలో పేర్కొన్నారు. ఉంగుటూరు మండలంలో రైతులు, కౌలు రైతులు దాళ్వా సాగుకు సమాయత్తం కావాలని ఏవో ప్రవీణ్ కుమార్ అన్నారు. స్క్రబ్ టైఫస్ ఇన్ఫెక్షన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి సూచించారు. ఎంపీపీ గంటా శ్రీ లక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పట్ల ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల మండల పొందాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రమేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామారావు ఏపీఎం ప్రభావతి,తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో సర్పంచుల్లో చదలవాడ రాజేంద్ర కుమార్, ఎంపీటీసీల్లో నాగరాజు మాత్రమే మాట్లాడారు. మిగిలిన సభ్యులందరూ మౌనవ్రతంతో ఉండిపోయారు. ఎంపీపీ శాఖల వారిగా రివ్యూ చేసి సమస్యలు తెలుసుకున్నారు.

మాజీ సీఎం జగన్‌ను కలిసిన కొట్టు నరేష్

విశాలాంధ్ర - గణపవరం: కె.వి.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అతి పేద ప్రజలకు ఆర్థిక పరమైన సేవా కార్యక్రమాలు అందిస్తానని గణపవరం గ్రామానికి చెందిన ప్రముఖ రొయ్యల వ్యాపారి కె.వి.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాత కొట్టు నరేష్ (కె.వి.ఆర్) మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి వివరించారు. జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కలిసి సంస్థ వివరాలను ఆయన తెలియపరిచారు. తాను ఎటువంటి ప్రయోజనం ఆశించకుండా ప్రజా సేవ చేయాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చినట్లు చెప్పారు. జగన్మోహన్ రెడ్డి మాట్లా డుతూ మీలాంటి వ్యక్తులు ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి

విశాలాంధ్ర -భీమవరం: ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించడమే గ్రీవెన్స్ లక్ష్యమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, భీమవరం టిడిపి ఇన్ ఛార్జ్ తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరం టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, పైఅధికారుల దృష్టికి తీసుకుని వెళ్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు ,కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్, పట్టణ టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, వీరవాసరం మండల జనసేన అధ్యక్షుడు జవ్వది బాలాజీ భీమవరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కొయ్యలగడ్డ గణపతి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు చెస్ పోటీలు

విశాలాంధ్ర-భీమవరం టౌన్: పాలకొల్లు పట్టణంలో యూరోకిడ్స్ సంస్థ అనసూయ చెస్ అకాడమీతో కలిసి ఆదివారం పాలకొల్లు బ్రాడీపేట బైపాస్ లో ఉన్న యూరో కిడ్స్ ఆవరణలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా చెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటన విడుదలచేశారు ప్రముఖ ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారుడు మాస్టర్ ఎన్ కృష్? తేజ ఆధ్వర్యంలో డిసెంబర్ 6 ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఈ పోటీలు నిర్వహిస్తామని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలో విజేతలకు రూ. 1000 నగదు బహుమతి అందజేస్తామన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ మెమెంటోతోపాటు ఇంటర్నేషనల్ క్రీడాకారుడు మాస్టర్ కృష్ణతేజతో ఫోటో దిగే అవకాశం కల్పిస్తున్నట్టు సంస్థ నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు చారవాణి 98481 05933 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని కోరారు.

విద్యార్థి చదువు నూరేళ్ళపంట

విశాలాంధ్ర-చింతలపూడి రూరల్: విద్యార్థి చదువు నూరేళ్ల పంట వంటిదని చిన్ననాటి నుండి వ్యక్తిగతమైన క్రమశిక్షణతో శ్రద్ధతో చదువుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జిల్లా అబివృద్ధి కమిటీ సభ్యురాలు మల్లాయ గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ చీకటి కవిత రమేష్ తెలిపారు. శుక్రవారం చింతలపూడి రూరల్ మండలం మల్లాయగూడెం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో బడి పిలుపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చదువుకోవడం ద్వారానే పేదరికం అధిగమించవచ్చని సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అందువలన మీ తల్లిదండ్రులకు మన గ్రామానికి మంచి గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ అభినందనీయం

విశాలాంధ్ర-కాళ్ళ: పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు, పేద తల్లిదండ్రులకు శీతాకాలాన్ని పురస్కరించుకొని దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని కాళ్ళ మండల తహసిల్దార్ జి. సుందర్ సింగ్ అన్నారు. కాళ్ళ మండలంలోని మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాల కాళ్ళ మెయిన్ పిఎస్, హెచ్ఎం. పి.ఆరోగ్య స్వామి తమ తల్లిదండ్రులు కీ.శే, యోహాను, మేరీకాంతాబాయమ్మల జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు సుమారు 18 వేల రూపాయల విలువచేసే 60 దుప్పట్లను గ్రామ సర్పంచ్ బందో విజేతతో కలసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుందర్‌సింగ్ మాట్లాడుతూ పిల్లలు ప్రభుత్వం అందిస్తున్న వసతులను, దాతలు ఇచ్చిన సహకారం ఉపయోగించుకుని చక్కగా చదువుకుని అభివృద్ధిని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారావు సత్యశ్రీ, సుభాషిణి, బబిత సిఆర్ఎంటి.వెంకన్న బాబు బంద పండు, బండారు. సోమేశ్వరరావు, బండారు.నాని తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో పీటీఎం

విశాలాంధ్ర-కాళ్ళ : మండలంలో ప్రతి పాఠశాలలో మెగా పేరెంట్- టీచర్ మీట్ (3.0) పండుగ వాతావరణంలో నిర్వహించామని మండల విద్యాశాఖ అధికారులు దొమ్మేటి శ్రీనివాసరావు, పాల ఏసుదాసు అన్నారు. ఈ సమావేశం ద్వారా ప్రోగ్రెస్ కార్డులు, అసెస్మెంట్ బుక్స్ యొక్క ఆవశ్యకతను తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. లిప్ యాప్ ను తల్లిదండ్రులతో డౌన్లోడ్ చేయించారు. దీని ద్వారా పిల్లల హాజరు వారు పొందిన మార్కులు తల్లిదండ్రులకు సులభంగా తెలుసుకోవడానికి వీలు పడుతుందని తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా నిర్వహించిన ఉపాధ్యాయులందరికీ పాల్గొన్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

లక్ష్యం చేరుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: విద్యార్థుల భవిష్యత్ నిర్మాణం, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని కృష్ణబలిజ పూసల వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పురపాలక ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పట్టుదలతో చదివితే మంచి భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుందని, స్కూల్లో గురువులు ఎంత బాధ్యతగా బోధిస్తారో, ఇంట్లో తల్లిదండ్రులు కూడా అదే శ్రద్ధతో పిల్లలను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండి షబీనా,హెడ్ మాస్టర్ షేక్ బాబాజీ సాహెబ్, యలమంచిలి శ్రీనివాసరావు, నాసిమా బేగం, గోలగాని రాంబాబు, గాదం భాస్కర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.